నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 08, జనవరి 2023 | 16 పేజీలు






2లో...

## రెండవ విడత కంటివెలుగు విజయవంతం చేయాలి

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి**





- నిధులు లేమితో సతమతం
- వచ్చిన నిధులను నెలసరి వాయిదాల చెల్లింపునకు జమ చేసిన వైనం
- గ్రామాల్లో సమస్యలు పరిష్కరించలేని పరిస్థితి
- నిధులు లేకపోవడంతో పారిశుద్యం, పరిశుభ్రతకు విఘాతం

అనంతగిరి, ప్రభాతవార్త

2014లో తెలంగాణ ఆవిర్భవించిన తరువాత టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి బంగారు తెలంగాణ సాధించే దిశగా అడుగులు వేసి జిల్లాలను, మండలాలను విభజించి తండాలను కూడా గ్రామపంచాయతీలుగా మార్చింది. బంగారు తెలంగాణలో భాగంగా అనేక పథకాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం అవి అమలు చేయడానికి కావాల్సిన నిధులను మంజూరు చేసినప్పటికీ విడుదల చేయడంలో జాప్యం చేస్తూ గ్రామ సర్పంచ్ అనేక

# అయోమయంలో.. సర్పంచ్‌లు


2 లో..

## నియోజకవర్గాల వారిగా నాయకుల నియామకం

**పార్టీ పనుల్లో నిమగ్నం**


2 లో..

# సంస్థాగత బలోపేత్తంపై బీజేపీ దృష్టి

నడిగూడెం, ప్రభాతవార్త

రాష్ట్రంలో బిజెపిని బలోపేతం చేసే దిశగా పార్టీ అధిష్టానం సంస్థాగతంగా చర్యలు చేపట్టింది. ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం నెలకొంది. బిజెపి, అధికార పార్టీ బిఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతుంది. ఒకవైపు ప్రజా సమస్యలపై ఉద్యమిస్తూ మరో వైపు కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్రంలో బిజెపి విస్తృతంగా ప్రచారం చేస్తూ పార్టీని బలోపేతం చేసేందుకు సర్వశక్తులు ఒడ్డుతుంది. బిజెపి నాయకులు కేసులకు సైతం వెనకడుగు వేయకుండా ప్రజా సమస్యలపై పోరాడుతూ అధికార పార్టీ చర్యలను ఎండగడుతూ బిజెపి ముందుకు సాగుతుంది. ఈ నేపథ్యంలో

## మళ్లీ అధికారం బిఆర్ఎస్‌దే

**తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్**

16లో...



16లో...

## మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్**

# అద్దె భవనాల్లో.. ఐసీడీఎస్ కేంద్రాలు

- అవస్థల పాలవుతున్న పల్లె ప్రజానికం
- చోద్యం చూస్తున్న అధికార గణం


వివరాలు 2 లో..

గుండాల, ప్రభాతవార్త : గ్రామాల ప్రాంతాల్లోని పేద ప్రజానికానికి మెరుగైన సేవలు అందిస్తున్న ఐసిడిఎస్ కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఎంతో మహోన్నత లక్ష్యంతో సమగ్ర శిశు అభివృద్ధి పథకం ఆద్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఆరోగ్యలక్ష్మి పథకం




# అయోమయంలో సర్పంచ్‌లు

(మొదటి పేజీ తరువాయి..)

రకాలైన ఇబ్బందులకు గురి చేస్తుందని అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను సక్రమంగా అందించకపోవడం వలన గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేకపోతున్నారని చర్చించుకుంటున్నారు. నిధులు కరెంట్ బిల్లులు చెల్లించడానికి నెలసరి వాయిదా చెల్లింపులకు మాత్రమే సరిపోతున్నాయని పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించే పరిస్థితి కూడా లేదని గ్రామపంచాయతీల్లో చర్చించుకుంటున్నారు. గ్రామపంచాయతీ ఖాతాలలో నిధులు లేక అభివృద్ధి పనులు చేపట్ట లేని పరిస్థితుల్లో పంచాయతీలు కొనసాగుతున్నాయి. చేపట్టిన పనులకు నిధులు లేక నాలుగు నెలలుగా సర్పంచ్‌లు ఎదురు చూస్తున్నారు. కొత్తగా ఏ పనిచేయాలన్నా నిధులు లేకపోవడంతో ముందడుగు వేయలేకపోతున్నారు. గ్రామాల్లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నాయి. 15వ ఫైనాన్స్ నిధులు ఏ పంచాయతీలో చూసినా లేవు. కనీసం పారిశుధ్య పనులు చేపట్టేందుకు కూడా నిధులు లేవు. బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు, చిన్న మొత్తాలలో చేపట్టే పనులకు కూడా సర్పంచ్‌లు ఆలోచన చేస్తున్నారు. సొంత నిధులతో పనులు చేయలేక, పనులు చేస్తే బిల్లులు ఎప్పుడు వస్తాయోననే ఆలోచనతో వెనకడుగు వేస్తున్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్‌గా గెలిచిన తరువాత ఎంతో కొంత నిధులు ఖర్చు చేసి పనులు చేపట్టారు. ఏ మాత్రం అభివృద్ధి పనులు మంజూరు కాకపోవడంతో అభివృద్ధి పనులకు వెనుకడుగు వేస్తున్నారు. పంచాయతీ ఖాతాలలో ఉన్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ బిల్లులు చెల్లించేందుకు ఇతర అవసరాలకు వినియోగించుకుంటున్నారు. పంచాయతీల్లో ఆర్థిక కష్టాలు మొదలయ్యాయి. కేంద్రం నిధులు ఇస్తే తప్ప చేసిన పనులకు బిల్లులు చెల్లించే పరిస్థితి కనిపించడం లేదు. 14వ ఆర్థిక సంఘం నిధులు ఉపయోగించి అభివృద్ధి పనులు చేపట్టిన సర్పంచ్‌లకు ఎదురుదెబ్బే తగిలింది. కేంద్రం నుండి వచ్చిన నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టవచ్చని సర్పంచ్‌లు భావించారు. మండలంలో 90 శాతానికి పైగా సర్పంచ్‌లు అధికారపక్షం నుండి గెలిచిన వారే కావడంతో ఎవరూ మాట్లాడడం లేదు. నిధులపై మాట్లాడితే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నట్లు భావిస్తారని సర్పంచ్‌లు అందరూ మౌనంగా ఉంటున్నారు. గ్రామాల్లో కరోనా వ్యాధి వృద్ధి చెందాక పారిశుద్య పనులు చేపట్టారు. కాలువల్లో పూడికలు తీయడం వంటి పనులు చేపట్టారు. మంచి నీటి పథకాలకు సంబంధించి మోటార్ల రిపేరు వంటి పనులు చేపట్టి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో ప్రస్తుతం ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదు. సర్పంచ్‌లు అందరూ నిధులు లేక ఖాళీగా ఉన్నారు. గ్రామాల మధ్య రున్న చిన్నపాటి రోడ్లకు గ్రావెల్ వేయని పరిస్థితుల్లో పంచాయతీలు ఉన్నాయి. కేంద్రం నుండి వచ్చే నిధులు పోతాయని ఉద్దేశ్యంతో హడావిడిగా ఎన్నికలు పెట్టారు. అయితే ఎన్నికలు జరిగాక వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వమే వినియోగించుకుందని సర్పంచ్‌లు వాపోతున్నారు. రాష్ట్ర స్థాయిలో సర్పంచ్‌ల ప్రతినిధులు మంత్రులను కలిసినా ఫలితం లేదని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. చేసిన పనులకు చెల్లింపులు కూడా ప్రశ్నార్థకమవడంతో సర్పంచ్‌లు అయోమయంలో పడ్డారు. నిధులు రాకపోవడంతో సతమతమవుతున్నారు. ఈ నెలలో 15వ ఆర్థిక సంఘం నిధులు పిఎఫ్ఎంఎస్ విడుదల అయినప్పటికీ అధికారులు వాటిని గ్రామపంచాయతీ ప్రతి నెల తప్పనిసరిగా చెల్లించాల్సిన సీసీ చార్జీలు, ట్రాక్టర్ ఈఎంఐ వంటి ఖర్చులకు నిల్వ చేసి ఉంచారు. ఖాతాలో ఉన్న డబ్బులు రాకపోవడంతో పారిశుద్య పనులు చేయడానికి అవకాశం లేకుండా పోయిందని, ఏ పని చేద్దామన్నా నిధుల కొరతతో సతమతమవుతున్నామని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై బిజెపి దృష్టి

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రంలో ఎలాగైనా బిజెపిని అధికారంలోకి తీసుకురావాలనే కృతనిశ్చయంతో పార్టీ జాతీయ నాయకత్వం దృష్టిసారించింది. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీని పటిష్టపరచి మెజార్టీ నియోజకవర్గాల్లో కాషాయ జెండా ఎగురవేసేందుకు పక్కా ప్రణాళికను రూపొందించింది. అందులో భాగంగానే నాలుగంచెల వ్యవస్థను పార్టీ అధినాయకత్వం ప్రవేశపెట్టింది. విస్తారక్, కన్వీనర్, ప్రభారి, పాలకులను నియమించింది. వీరికి పార్టీ భాద్యతలు అప్పగించి ఆయా నియోజకవర్గాలకు పంపారు. ఈ మేరకు పాలకులు నియోజకవర్గాల్లో పర్యటిస్తూ కార్యకర్తలు, నాయకులను కలుస్తూ సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించే భాద్యత పాలకులే చూసుకోవాలి. వారు ప్రతి నెలా మూడు రోజులు నియోజకవర్గాల్లో పూర్తి సమయం కేటాయించి పని చేయాలి. పార్టీ అధిష్టానం నిర్ణయించిన నిబంధనలను పాటిస్తూ పార్టీ విస్తరణ కోసం కృషి చేస్తున్నారు. రాజకీయ సలహాలు ఇస్తున్నారు. వనరులను సమకూర్చుకుంటున్నారు. పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించే భాద్యత పాలకులకు అప్పగించారు. ప్రభారి నెలలో 10 రోజులు నియోజకవర్గాల్లో పూర్తి సమయాన్ని కేటాయించి పార్టీ సూచించిన పనులు పూర్తిగావించాలి. ఈ క్రమంలో వారు కూడా ఆయా నియోజకవర్గాల్లో పర్యటిస్తూ పరిస్థితులను సమీక్షిస్తున్నారు. కన్వీనర్ నెలలో కనీసం 20 రోజులు పార్టీ పనులకు సమయాన్ని కేటాయించాలి. పార్టీ బలోపేతానికి, కార్యక్రమాల నిర్వహణకు పనిచేయాలి. పార్టీ ఏ పిలుపు ఇచ్చినా అందుకు అనుగుణంగా నడుచుకునేందుకు కన్వీనర్లు కృషి చేస్తున్నారు. ఇకపోతే విస్తారక్ పూర్తి సమయం పార్టీ పనులకు కేటాయించి ఎన్నికలు పూర్తి అయ్యేంత వరకు ఆయా నియోజకవర్గాల్లోనే మకాం వేసి పార్టీ కార్యక్రమాలను సమీక్షించాలి. పాలకులు కేటాయించిన విధుల్లో భాగంగా బూత్ కమిటీల అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇంచార్జిలు మండల కమిటీల అధ్యక్షులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 7లోపు అన్ని కమిటీల నియామకం పూర్తి చేసి పార్టీ బలోపేతంపై దృష్టిసారించారు.

శనివారం బూత్ కమిటీ సభ్యులతో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా వర్చువల్ సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతంపై సమావేశంలో ఆయన వారితో మాట్లాడారు. ఏది ఏమైనప్పటికీ ప్రజల సంక్షేమం దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఫసల్ భీమా యోజన, ఉజ్వల గ్యాస్ యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి, సురక్షా భీమా, అటల్ పెన్షన్ యోజన తదితర పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసేందుకు బిజెపి నాయకులు ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ఇదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఉద్యమిస్తున్నారు.

జరగబోయే శాసనసభ ఎన్నికల్లో అన్ని నియోజవర్గాల్లో అభ్యర్థులను నిలబెట్టి గట్టి పోటీ ఇవ్వడంతో పాటు మెజార్టీ స్థానాలను కైవసం చేసుకునేందుకు పార్టీ జాతీయ నాయకత్వం సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు నాలుగంచెల వ్యవస్థను ప్రవేశపెట్టి కార్యకర్తలు, నాయకుల్లో ఉత్సాహాన్ని నింపుతుంది.

# అద్దెభవనాల్లో కొనసాగుతున్న ఐసిడిఎస్ కేంద్రాలు

(మొదటి పేజీ తరువాయి..)

ద్వారా బాలింతలకు, గర్భిణీస్త్రీలకు బోజనం, పాలు, గుడ్లు పంపిణి చేస్తున్నారు. ఇంతటి ప్రాదాన్యత కలిగిన అంగన్‌వాడి కేంద్రాలు అరకొర సౌకర్యాలు కలిగిన అద్దె భవనాల్లో కేంద్రాలు నిర్వహిస్తుండడంతో పల్లె ప్రజానికం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆద్వర్యంలో 844 కేంద్రాలు, 57 మినీ ఐసిడిఎస్ కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఇందులో 234 స్వంత భవనాలు ఉండగా 244 కేంద్రాలు అరకొర సౌకర్యాలు కలిగిన ఇరుకు గదుల్లో కేంద్రాలు నిర్వహిస్తున్నారు. కేంద్రాల నిర్వహణకు ప్రతీనెల సుమారుగా రూ.750 అద్దె చెల్లిస్తుంది. అతితక్కువ అద్దె రుసుము ఉండడంతో ఐసిడిఎస్ కేంద్రాల నిర్వహణకు అద్దెకు ఇండ్లు ఇవ్వడానికి గ్రామాల్లో మొగ్గుచూపకపోతుండడంతో కేంద్రాల నిర్వహకులు బ్రతిమిలాడి కేంద్రాలు నిర్వహించాల్సిన దుస్తితి గ్రామాల్లో నెలకొన్నది. గుండాల మండలంలో 37 అంగన్‌వాడి కేంద్రాలు ఉండగా అందులో 12 కేంద్రాలు పాఠశాలల ప్రాంగణంలోగల(ఫ్రీ బిల్డింగ్స్‌లో) నిర్వహిస్తున్నారు. మరో ఐదు కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. శిధిలావస్తకు చేరుకున్న అద్దె భవనాల్లో ఐసిడిఎస్ కేంద్రాలు నిర్వహిస్తుండడంతో బారీ వర్షాలు కురుస్తున్న సందర్భంలో ఎప్పుడు ఏ ఉపద్రవం ముంచుకు వస్తుందోనని కేంద్ర నిర్వహకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర బయాందోళనకు గురవుతున్న




సంఘటనలు సైతం లేకపోలేదు. ప్రభుత్వం కొండంత ఆశయంతో లక్షలు వెచ్చించి కేంద్రాలు నిర్వహిస్తున్నప్పటికీ అధికారుల అలసత్వంతో అరకొర సౌకర్యాలు కలిగిన అద్దె భవనాల్లో కేంద్రాలు నిర్వహించాల్సిన దుస్తితి నెలకొన్నదని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి పాఠశాల ప్రాంగణాల్లోనే(ఫ్రీ బిల్డింగ్స్) కేంద్రాలు నిర్వహించకుండా ప్రజల ఆమోదం మేరకు కాలనీలకు సమీపంలోనే ఐసిడిఎస్ కేంద్రాల నిర్వహణకు పక్కా భవనాలు నిర్మించి గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థులకు, గర్భిణీస్త్రీలకు, బాలింతలకు ఏ మేరకు సౌకర్యాలు కల్పిస్తాలో వేచిచూడాల్సిందే.

# రెండవ విడత కంటివెలుగు విజయవంతం చేయాలి

**నల్లగొండ ప్రతినిధి/సూర్యాపేట, 7జనవరి, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కంటి సమస్యలతో, అంధత్వంతో బాధపడుతున్న ప్రజలకు కంటివెలుగు ద్వారా కార్యక్రమం ద్వారా పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు అందిండం ముఖ్య ఉద్దేశంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కంటి వెలుగు రూపకల్పన చేశారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ కలెక్టరేట్‌లోని ఉదయాదిత్యభవన్‌లో నల్లగొండ, యాదాద్రి, భువనగిరిసూర్యాపేట జిల్లాల ప్రజా ప్రతినిధులు, అధికారులతో జగదీశ్‌రెడ్డి కంటివెలుగు నిర్వహణపై అవగాహనసదస్సు నిర్వహించారు. మొదటి విడత కంటివెలుగు కార్యక్రమం మంచి ఫలితాలు వచ్చాయని, ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ హైద్రాబాద్ నుండి కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. వంద రోజుల్లో కార్యకమ్రం పూర్తి చేసి అవసరమైనవారికి కళ్లద్దాలు పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు.ప్రపంచ చరిత్రలోనే కంటివెలుగు కార్యక్రమం అద్భుతమని వెల్లడించారు. ప్రజా శాసనసభ్యులు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, ఎంఎల్‌సిలు, తదితర ప్రజా ప్రతినిధులు అందరూ సమన్వయంతో ఈకార్యక్రమం నిర్వహణ చేపట్టి ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలని, కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. అనంతరం కంటివెలుగు కార్యక్రమ షెడ్యూల్ ప్రజా ప్రతినిధులకు అందజేశారు.షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహించిన అనంతరం అయింట్‌మెంట్,ఐ డ్రాప్స్,మందులు అందించడం జరుగుతుందని, ప్రస్తుతం 30వేల కళ్లద్దాలు జిల్లాకు వచ్చాయని, ఇంకా వస్తాయని తెలిపారు. గ్రామాలలో , మండలాలలో ఫెక్సీలు ఏర్పాటు చేసి కంటివెలుగు కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రభుత్వ వైద్యరంగంపై ప్రజలకు నమ్మకం పెరిగిందని ,పిహెచ్‌సిలలో ఓపి, నార్మల్ డెలివరీలు పెరిగాయని అన్నారు. ఆరోగ్య రంగంలో రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలిచిందని అన్నారు. అదేవిదంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ముఖ్యమంత్రి కెసిఆర్ తన పరిపాలనా దక్షతతో రాష్ట్రం అనేక రంగాలలో ప్రగతి సాధించిందని, ఉచిత విద్యుతు, మిషన్ భగీరథ, చెరువుల పూడిక,తదితర అమలు చేస్తుందన్నారు. ఈ సదస్సులో భువనగిరి, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల కలెక్టర్‌లు టి.వినయ్ కృష్ణారెడ్డి, పమేలా సత్పతి, హేమంత్ కేశవ్,అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి,ట్రైకార్ చైర్మన్ రామచంద్ర నాయక్, భువనగిరి,నల్లగొండ, సూర్యాపేట జిల్లాల జెడ్‌పి చైర్మన్‌లు ఎలిమినేటి సందీప్‌రెడి, బండ నరేందర్‌రెడ్డి, గుజ్జ దీపిక ,శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, బాస్కర్‌రావు, గాదరి కిషోర్,రవీంద్రకుమార్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఖుష్బుగుప్తా, జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, మున్సిపల్ చైర్మన్‌లు , కమీషనర్‌లు, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారులు, తదితర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా రాపత్తు ఉత్సవం

***భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :***

భారతదేశంలోనే దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీవైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలలో భాగంగా రాపత్తు ఉత్సవాలు ఆరవ రోజు గోదావరి నదీ సమీపంలో గల పునర్వసు మండపం వద్ద శనివారం స్వామివారి రాపత్తోత్సవం వైభవోపేతంగాజరిగింది. శ్రీసీతారామచంద్ర స్వామి వారు ఆలయం నుండి స్వామి వారి ఉత్సవమూర్తులను మేళతాళాలతోను, కోలాట నృత్యాలతో, బాణాసంచా పేలుళ్ళతో అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో ఊరేగింపుగా బయలుదేరి భద్రాచలం పురవీధుల మీదుగా భక్తులకు దర్శనమిస్తూ మండపంనకు చేరుకున్నారు. వేదపండితులు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం తీర్థప్రసాదాలు భక్తులు అందజేశారు. ఈ కార్యక్రమం మొదలు నుండి చివరి వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తుల కోలాహాల నడుమ జరిగింది.

# మెగా జాబ్‌మేళా విజయవంతం

***కొత్తగూడెం, జనవరి 7 - ప్రభాతవార్త:***

జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాకు రిబ్బన్ కట్ చేసి హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు ప్రారంభించారు. అన్ని కంపెనీల హెచ్ఆర్ ప్రతినిధులకు అభినందనలు, ఉద్యోగం కోసం వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. 8 వేలకు పైగా రిజిస్ట్రేషన్లు జరిగాయని, దానిలో దాదాపు 7 వేల మంది అభ్యర్థులు పాల్గొన్నారని అన్నారు. నిరుద్యోగ నిర్మూలనకై జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న జాబ్‌మేళా విజయవంతం చేయడానికి, నిరుద్యోగాన్ని అరికట్టడానికి నేను వేసిన ఈ ఒక్క అడుగుకు వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉపాధి, సహాయ సేవా కార్యక్రమాలు చేసకోవడానికి పట్టణ ప్రజలు మరింత సహాయ సహకారాలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, కాంపెల్లి కనకేష్, మోదుగు జోగారావులు పాల్గొన్నారు.

## ఆర్‌కెఎస్ చైర్మన్ జన్మదిన వేడుకలు

*నల్లగొండఅర్బన్,7జనవరి, ప్రభాతవార్త:*

నల్లగొండ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైరమన్ , 8వ వార్డు కౌన్సిలర్ పల్లి రామారాజు యాదవ్ జన్మదిన వేడుకలు నల్లగొండ పట్టణంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో వివిద కార్యక్రమాలు నిర్వహించారు.మెగా రక్తదాన శిభిరాన్ని అభిమానుల మద్య ప్రారంభించిన అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అభిమానులు ఆయనను గజమాలతో సత్కరించారు. పట్టణంలోని చర్లపల్లి బైపాస్ నుండి భారీ బైక్ ర్యాలి నిర్వహించారు. తనపై అభిమానం చూపుతున్న మిత్రులు కార్యకర్తలు, శ్రేయోభిలాషులకు రామరాజు యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.ఆయన పుట్టిన రోజు వేడుకలలో పెద్ద సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా పిల్లి రామరాజు యాదవ్ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని కలిసి ఆయన ఆశిస్సులు





తీసుకున్నారు.అదేవిదంగా విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్‌రెడ్డిని సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం సీనియర్ నాయకులు ,నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డిని పిల్లి రామరాజుయాదవ్ తన పుట్టినరోజు సందర్భంగా కలిసి ఆశీర్వచనం తీసుకున్నారు.

## ఆటోను ఢీ కొట్టిన ఇసుక ట్రాక్టర్

*నాగారం, జనవరి 07, ప్రభాతవార్త:*



నాగారం మండల పరిధిలోని పణిగిరి క్రాస్ రోడ్‌లో ఆటోను ఇసుక ట్రాక్టర్ ఢీ కొట్టిన సంఘటన శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నాగారం మండల పరిధిలోని పేరబోయినగూడెం బికేరువాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న తిరుమలగిరి మండలం మాలిపురం గ్రామ నివాసి విజయ్‌కు చెందిన ఇసుక ట్రాక్టర్ ఈటూరు వైపుకు ఇనప రాడ్లతో వెళ్తున్న ట్రాలీ ఆటోలు వేగంగా ఢీ కొట్టింది. ఆ సమయంలో ఆటో డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రాణాపాయం తప్పందని స్థానికులు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ మితిమీరిన వేగం నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు తెలిపారు. ఇకనైనా పోలీసులు రెవెన్యూ యంత్రాలు స్పందించి నంబర్ ప్లేట్లు లేని ఇసుక ట్రాక్టర్లపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## జర్నలిస్టుల సభ పోస్టర్ ఆవిష్కరణ

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జరగబోయే టియుడబ్ల్యూజె(హెచ్-143) రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌లను శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జూకంటి అనిల్, జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్, ప్రజాపక్షం జిల్లా స్టాపర్ దుదుక రామకృష్ణలు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం కొరకు, సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లో జరగబోయే మహాసభల్లో జిల్లా జర్నలిస్టులు అధిక సంఖ్యల పాల్గొని సభలు విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో టియుడబ్యూల్యజె(హెచ్-143) జిల్లా యూనియన్ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ కందుల శ్రీనివాస్‌రావు, చెన్‌రాజుశేఖర్, భాస్కరుని సూర్యంరాజు,



పెండెం రవి, ఏషాల కృష్ణ, పాముల మహేందర్ గౌడ్, జివిలికలపల్లి మహేష్, తునికి శ్రీనివాస్ గౌడ్, చాంద్‌పాషా, కొండల్‌పల్లె నరేష్ గౌడ్, కొండం నాగరాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలు తప్పక వేయించాలి

### డీఐఓ వెంకటరమణ



*మోతె, జనవరి 07, ప్రభాతవార్త:*

చిన్నపల్లలకి వ్యాధి నిరోధక టీకాలు తప్పక వేయించాలని జిల్లా వ్యాధి నిరోధక అధికారి వెంకటరమణ అన్నారు. శనివారం మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. 9 నుండి 12 నెలల పిల్లలకు ఎంఆర్‌వన్, పీసీవీబీ, విటమిన్ ఏ సంబంధించిన టీకాలు అందుబాటులో ఉన్నాయని, జనవరి 4 నుండి కోవిడ్ వ్యాక్సిన్ మొందటి, రెండోవ, బూస్టర్ డోసులు సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, మోతె ప్రభుత్వ హాస్పటల్‌లో అందుబాటులో ఉన్నాయని, టీకాలు వేయించుకొని వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి డీఐఓ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కమలమ్మ, ఏఎన్ఎంలు పద్మ, నిర్మల, హెల్త్ అసిస్టెంట్ సైదులు, ఆశ వర్కర్ రజిని, అంగన్వాడి టీచర్ నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## పొట్టిమర్తి వద్ద కొనసాగుతున్న దీక్షలు

*రాజాపేట, జనవరి 07, ప్రభాతవార్త:*



రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంతగ్రామాల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ శనివారం 151వ, రోజు చుట్టుఉన్న గ్రామ ప్రజల సమక్షంలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలో చిన్న గౌరయిపల్లి గ్రామ ఉపసర్పంచ్ గంజిపాండు బింగిరమేష్, బందిలయాదగిరి, ఎలగందుల శ్రీనివాస్, చెన్న నర్సింగరావు, బల్ల వెంకటేశం, కటకం పెద్ద వెంకటేశం, చల్లురు చిన్న పోచయ్య, కలకుంట్ల కొమురయ్య, వడ్లకొండ నారాయణ, యస్.కె హుస్సేన్, దొంకేన బాస్కర్, కనుగంటి శ్రీనివాస్‌రెడ్డి, బొద్దుల వెంకటేశం, బల్లహరిష్, బల్లయదేశ్, బల్ల నరహరి, లెల్ల పాటి నర్సిరెడ్డి, బొమ్మ నరేష్, ఎదునూరి ప్రభాకర్, తటిప్రభార్, కటకం నాగేష్, కటకం గణేష్, పాము సత్తయ్య, గోళికిరన్, ఆడెపు శ్రీశైలం, లెల్లేపటి పాపిరెడ్డి, మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు

*రాజాపేట, జనవరి 07, ప్రభాతవార్త:*





రాజాపేట మండలం రఘునాథపురంలోని కోరికలు తీర్చే భూదేవి సమేత వెంకటేశ్వర ఆలయంలో దనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం తిరుప్పావై 23వ రోజు ఆలయ అర్చకులు శ్రీ కృష్ణమాచార్యులు సూర్యోదయానికి ముందే ప్రభాత వేళ శ్రీ స్వామివారి గర్భాలయంలో వేంచేపు చేసిన శ్రీ గోదాదేవి అమ్మ వారికి తిరుప్పావై పర్వాలు పాశురాల పఠకం శ్రీ గోదారంగనాథస్వామిని కొలుస్తూ అష్టోత్తర నామార్చనలు ప్రత్యేక పూజలు వైష్ణవ సాంపద్రాయ పద్దతిలో ఘనంగా నిర్వహించారు.

## స్టోరీ టెల్లింగ్ విజేతలకు ప్రశంసా పత్రాలు

*అడవిదేవులపల్లి,7జనవరి, ప్రభాతవార్త:*



మానవ వనరుల కేంద్రంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీజర్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా వారి ఆధ్వర్వయంలో శనివారం మండలస్థాయి స్పెల్ విజర్డ్ , ఇంగ్లీష్ టెల్లింగ్ విభాగాలలో నిర్వహించిన పోటీలలో అడవిదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కె. రూప ప్రథమ స్థానం, కె. చరణ్య 2వ స్థానం , స్టోరీ టెల్లింగ్ విభాగంలో టి. భవ్యశ్రీ 2వ స్థానం, కెజిబివి విద్యార్థిని శ్రవంతిలు విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఎల్టానల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఎండి అబ్బాస్ అలీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఎం. కవిత, కె.గీత వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం. ఎండి అబ్బాస్ అలీ, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ పద్మారాణి, ఉపాద్యాయులు, విద్యార్థులు,ల్గొన్నారు.

## ఓపెన్ అడ్మిషన్‌లకు స్పెషల్ అవకాశం

*అడవిదేవులపల్లి ,7జనవరి, ప్రభాతవార్త:*

తెలంగాణ ఓపెఎన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఒకే ఏడాదిలో టెన్త్ పూర్తి చేసుకునే అవకాశంతో పాటు 10వ తరగతి పాసైనవారు ఏడాదిలోనే ఇ ంటర్ పూఇర్త చేసే అవకాశం కల్పిస్తుందని ఓపెన్ స్కూల్ అడవిదేవులపల్లి కోఆర్డినేటర్ మహ్మద్ అబ్బాస్ అలీ , సహాయ కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రావు తెలిపారు.అడ్మిషన్ల గడువు గతంలోనే పూఇర్త అయినప్పటికి అడ్మిషన్లు పొందేందుకు మరో అవకాశం కల్పించినట్లు వారు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు 10వ తరగతి అడ్మిషన్‌కోసం రికార్డుషీటు, కులధృవీకరణ పత్రం ,ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ ఫోటోలతో జనవరి 13లోపు సంప్రదించాలిని వారు తెలిపారు.

## ఈ నెల తొమ్మిదిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

*తుంగతుర్తి, జనవరి 07, ప్రభాతవార్త:*

ఈ నెల 9న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ గుండెగాని కవిత రాములుగౌడ్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బీమ్ సింగ్ అన్నారు. శనివారం మండల సమావేశంలో మాట్లాడుతూ ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు హాజరవుతున్నందున ఆయా శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు.

## అన్నదానానికి బియ్యం వితరణ

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదానం కార్యక్రమంలో శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ తుర్కపల్లి దాతల సహకారంతో నిర్వహిస్తున్న శాశ్వత అన్నదాన కార్యక్రమానికి తుమ్మల తిరుపతిరెడ్డి, మమత 50 కేజీలు బియ్యం, రూ.2000లను దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ బిరు బాలమల్లయ్య, దేవాలయ కమిటీ సభ్యులు కందుకూరి అమర్నాథ్, పత్తిపాటి హనుమంతరావు, రంగ శంకరయ్య, కళాశికం జగదీష్, ఆదిమూలం సురేష్, నాగపూరి రవి, జూపల్లి గణేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల, జనవరి 07 ప్రభాతవార్త



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాధ వృద్ధాశ్రమంలో మండలంలోని ఆకుపాముల గ్రామానికి చెందిన తాళ్లపాక అర్జున్, మౌనిక దంపతుల కుమారుడు గుణసందేశ్ పుట్టిన రోజు సందర్భంగా శనివారం అనాధ ఆశ్రమంలో ఉన్న మానసిక వికలాంగులు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి వారికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫాస్టర్ జీవరత్నం మాట్లాడుతూ ఇలా వృద్ధాశ్రమంలో అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని, ఇలాగే ప్రతి ఏటా తమ పిల్లల పుట్టిన రోజు వేడుకలు, వివాహ వార్షికోత్స వాలతో పాటు ఆశ్రమానికి మున్ముందు తమ సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి సుధాకర్‌గౌడ్, తాళ్లపాక బాబు, మధు, నవీన్, కిరణ్, ఫాస్టర్ కేరి, కేసగాని రమేష్, అలవాల నరేష్, దొంతగాని నాగరాజు, అప్పికట్ల ఉదయ్, తాళ్లపాక వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి పనుల పరిశీలన

నడిగూడెం, జనవరి 07 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నడిగూడెం బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం మన ఊరు మన బడి పనులను ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు పరిశీలించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ. 8 లక్షలు మంజూరు కాగా పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణ పనులు చేపట్టారు. పనులను వేగవంతం చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోరారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సహకారంతో నిధులు మంజూరు కాగా విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా మరుగుదొడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సలీం షరీఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రూ. 37 వేలు విలువ చేసే వెండి కిరీటం బహుకరణ

నడిగూడెం, జనవరి 07 ప్రభాతవార్త



మండలంలోని రత్నవరం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారికి గ్రామ సర్పంచ్ పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి కుమార్తె సామల ఉమా శ్రీనివాస్‌రెడ్డి శనివారం వెండి కిరీటాన్ని బహుకరించారు. దీని విలువ రూ. 37,100. వెండి కిరీటాన్ని ఆలయంలో అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శివయ్య, కమిటీ సభ్యులు పసుపులేటి వినయ్‌వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ కమిటీలు బలోపేతం కావాలి

కోదాడ రూరల్, జనవరి 07 ప్రభాతవార్త



రాబోయే ఎన్నికల్లో బిజెపి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని, ప్రజలను చైతన్యపరిచే భాధ్యత బూత్ కమిటీలదేనని, బూత్ కమిటీలు పార్టీ కార్యక్రమాల్లో మరింత భాగస్వామ్యం కావాలని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా వర్చువల్ సమావేశంలో కోరారు. శనివారం స్థానిక సీతారామ ఫంక్షన్ హాల్‌లో బిజెపి బూత్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులతో ఏర్పాటు చేసిన వర్చువల్ సమావేశంలో పార్టీ పరమైన పలు విషయ అవగాహనను ఆయన కల్పించారు. ప్రధాన మంత్రి మోదీ అమలు చేసు ్తన్న సంక్షేమ పథకాలు రాష్ట్రంలో గడప గడపవకు చేయాల్సి న భాధ్యత బూత్ కమిటీలదేనన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను పార్టీ పరంగా ఉద్యమాలు నిర్వహించి ఎండగట్టాలన్నారు. పార్టీ బలోపేతం కోసం విస్తృతంగా కృషి చేయాలన్నారు. ప్రధాని మోదీ పాలన భారతదేశానికి ఆదర్శంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి తెలంగాణ రాష్ట్రంలో అఖండ విజయం సాధించాలన్నారు. బూత్ స్థాయి నుండి పార్టీ కార్యక్రమాలను విస్తృతపరచాలన్నారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి మాట్లాడుతూ వర్చువల్ సమావేశంలో జాతీయ అధ్యక్షుడు పేర్కొన్న అంశాలను నాయకులు, కార్యకర్తల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలన్నారు. వర్చువల్ సమావేశం ఎంతో ఉత్తేజాన్ని కలిగించి ఒదన్నారు. కనగాల నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి చాడా శ్రీనివాస్‌రెడ్డి, అక్కిరాజు యశ వ్ంత్, నూనె సులోచన, పోలిశెట్టి కృష్ణయ్య, వంగ వీటి శ్రీనివాసరావు, యాదా రమేష్, సాతులూరి హనుమంతరావు, నకిరేకంటి జగన్‌మోహన్‌రావు, చల్లా వెంకటకృష్ణ, మతీన్, చలిగంటి ప్రమీల, పురుషోత్తం పాల్గొన్నారు.

## ఎంపి నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కోదాడ టౌన్, జనవరి 07 ప్రభాతవార్త



కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని గోపిరెడ్డి నగర్ గురువారెడ్డి బజారు నందు ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మినరల్ ఫండ్ నిధుల ద్వారా రూ. 5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ప్రారంభించినట్లు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఎంపీ నిధుల ద్వారా పట ్టణంలో అభివృద్ధి పనులు జరగడం పట్ల ఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాచేపల్లి వెంకటేశ్వరరెడ్డి, సంజీవరెడ్డి, కృష్ణచారి, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, చల్లా శ్రీనివాస్, నాగిరెడ్డి, గురువారెడ్డి, వెంకన్న, రవీందర్‌రెడ్డి, మహానందరెడ్డి, పవన్, సలీం నవీన్, సీతారెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రం నాగిరెడ్డి మృతి భాదాకరం

మునగాల, జనవరి 07 ప్రభాతవార్త



మండలంలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు ఎర్రం రామకృష్ణారెడ్డి తండ్రి నాగిరెడ్డి మృతి భాదాకరమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం ఆయన స్వగృహంలో ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, టిఆర్ఎస్ నాయకులు ఎలకా నరేందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గోవింద్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సైదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జిగా కత్తి శ్రీను

మునగాల, జనవరి 07 ప్రభాతవార్త

మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జిగా కత్తి శ్రీను మాదిగ, మండల కో ఇంచార్జిలుగా లంజపల్లి నాగరాజు, రమేష్‌లు నియామకమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏపూరి రాజు మాదిగ, జిల్లా నాయకులు కొత్తపల్లి అంజయ్య, పాతకొట్ల నాగరాజులకు వారు ధన్యవాదాలు తెలిపారు. మందకృష్ణ మాదిగ నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ మాదిగల ఆకాంక్ష అయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించడానికి మాదిగ జాతిని సంఘటితం చేస్తూ ముందుకు సాగుతామన్నారు.

## ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభను జయప్రదం చేయాలి

నిడమనూరు, జనవరి 07 ప్రభాతవార్త



రాజ్యాంగ ఫలాలు మాదిగ, ఉప కులాలకు దక్కాలంటే ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించి అమలు చేయాలని తద్వారానే మాదిగ, ఉప కులాల బతుకుల్లో వెలుగు వస్తుందని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు బొజ్జ చిన్న పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల సదస్సు గ్యార శ్రీనివాస్ అధ్యక్షతన నిర వ్హించగా ఆయన మాట్లాడుతూ బిజెపి మాదిగల ఆకాంక్షను నెరవేర్చకుండా నమ్మించి మోసం చేసిందన్నారు. ఈ నెల 11న బెంగుళూరులో జరగబోయే ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభకు మాదిగలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొజ్జ శేఖర్‌బాబు, బొజ్జ యేసు, శోభన్‌బాబు, ఇరుగంటి భాను, దైద శ్రీకాంత్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీలలో పనిచేస్తున్న బాలకార్మికులకు విద్యాబోధన

ఆత్మకూర్ఎస్, జనవరి 07, ప్రభాతవార్త:



మండల పరిధిలోని పాత సూర్యాపేట శివారులలో ఇటుకలు తయారు చేయుటకు గత రెండు నెలల క్రితం ఒరిస్సా రాష్ట్ర ం నుండి 50 కుటుంబాలు వలస వచ్చాయి. తల్లిదండ్రులతోపాటు పిల్లలు ఇటుకల పనిచేస్తున్నారు. ఇందులో 5 నుండి 18 సంవత్సరాలలో పిల్లలు 40 మంది ఉండగా శనివారం వీరికి చదువు లేదని ఎంవీఎఫ్ ఆధ్వర్యంలో బట్టి యజమానితో మాట్లాడారు. ఒరిస్సా పిల్లలు కాబట్టి వాళ్లకి హిందీ బాషలో విద్యానందించేందుకు పాత సూర్యాపేట నెమ్మికల్ పాఠవాలల ఉపాధ్యాయులు పిల్లలదగ్గరకు వెళ్లి వాళ్ల పేర్లు లిస్ట్ అవుట్ చేశారు. తెలుగు రాదు కాబట్టి ఇటిక పెట్టి ఓనర్‌తో మాట్లాడి తనే ఒక హిందీ వచ్చిన వాలంటర్‌ను నియమించి అందరి పిల్లలకు చదువు చెప్పిస్తామని తెలిపారు. ఇందులో పాల్గొన్నవారు కాంప్లెక్స హెచ్ఎం రంగాచారి, పాత సూర్యాపేట జడ్పిహెచ్ఎస్ స్కూల్ హెచ్ఎం ప్రకాష్, ఫౌండేషన్ మండల ఇంచార్జి వత్సవాయి లలిత, ఆర్గనైజ్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయం: కాసం

**ఆలేరుటౌన్, జనవరి 07, ప్రభాతవార్త:**

ఆలేరు నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేస్తాం అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు సుధాగాని హరి శంకర్‌గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్‌లు అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో స్థానిక ఏఎన్ఆర్ గార్డెన్‌లో 119 నియోజకవర్గంలో బీజేపీ పోలింగ్ బూత్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కమిటీ సభ్యుల సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే బీజేపీ పాలక్ ములుగిరి బిక్షపతి హాజరై ఈ సందర్భంగా సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబ పాలనకు చామరగీతం తప్పదని తెలంగాణలో రాక్షస పాలన సాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రబుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని దుయ్యబట్టారు. ప్రతిశక్తి కేంద్ర ఇంచార్జ్‌లు నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలు గడపగడపకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు బడుగు జహంగీర్, మండల అధ్యక్షులు దుసరి రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శి ఉట్కూరి అశోక్, ఐడియా శ్రీనివాస్, సముద్రాల కల్పన అయిలి సందీప్, పులిపలుపుల మహేష్, బందెల సుభాష్, అరె పోశెట్టి గౌడ్, కల్లెం రాజు, తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం చేసిన చైర్మన్

**ఆలేరుటౌన్, జనవరి 07, ప్రభాతవార్త:**



ఆలేరు పురపాలక సంఘం 6వ వార్డు పలు అభివృద్ధి పనులు మునిసపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ప్రారంభోత్సవం చేశారు. శనివారం స్థానిన బహదూర్‌పేట సుద్దగడ్డ కాలనీలో 5 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో రాయపురం అంజయ్య ఇంటి నుండి అంబటి కృష్ణ మూర్తి ఇంటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, కుళ్ల వెంకటేశ్, యూత్ అధ్యక్షులు పల్లె మల్లేష్, దొంతుల ఎల్లేష్, వట్టిపల్లి లక్ష్మణ్, జెట్ట బాలనర్సయ్య, అంకిరెడ్డి కృష్ణ, రాయపురం శేఖర్, పత్తి వెంకటేశ్, గజరాజ్ సంపత్, పత్తి వెంకటేశ్, ముద్దికొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ నియామకాల్లో కఠిన నిబంధనలు తొలగించండి

**మోతె, జనవరి 07, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఎస్ఐ, కానిస్టేబుల్ నియామకాల్లో కఠిన నిబంధనలు తొలగించాలని పీడీఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విప్లవరాజ్ ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ ఉద్యోగాల ఎంపికలో అమలు చేస్తున్న దేహదారుడ్య పరీక్షల్లో కఠిన నిబంధనల వల్ల ఉద్యోగాన్ని చేజేతుల కోల్పోవాల్సి వస్తుందని, మెరిట్ విద్యార్థులు కూడా పరీక్షకు దూరం అయ్యే పరిస్థితి నెలకొంది అని వారు ఆవేధన వ్యక్తం చేశారు. పోలీస్ నియామకాల దేహ దారుడ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఇప్పటికైనా నిబంధనలు సడలించి, కఠిన నిబంధనలు తొలగించి పరుగు పందెంలో అర్హత సాధించిన అర్హులందరినీ, మెయిన్స్ రాత పరీక్ష రాసే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పేదలకు సేవ చేస్తే భగవంతునికి చేసినట్లే: కౌన్సిలర్

**ఆలేరుటౌన్, జనవరి 07, ప్రభాతవార్త:**



పేదలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్లే అని ఆలేరు పురపాలక సంఘం 8వ వార్డు కౌన్సిలర్ దాసి నాగలక్ష్మి సంతోష్ అన్నారు. శనివారం వంగపల్లి గ్రామంలో ఉన్న అమ్మ ఒడి మానసిక వికలాంగుల సంస్థ అనాథ ఆశ్రమంలో వృద్దులకు వికలాంగులకు పండ్లు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బారత యవజన సంఘం నాయకులు భరత్ కుమార్, బాలరాజు, ప్రశాంత్, చందు, రామ్, చింటు తదితరులు పాల్గొన్నారు.

# గోశాలను సందర్శించిన వ్యాపార యజమానులు

**ఆలేరుటౌన్, జనవరి 07, ప్రభాతవార్త:**



ఆలేరు పురపాలక 6వ వార్డు బహదూర్‌పేటలో శ్రీ సారబుండ్ల సావిత్రమ్మ లక్ష్మారెడ్డి గోశాలను శనివారం ఆలేరులోని వ్యాపార యజమాని సత్సాల్ చౌదరి, గోవింద్‌చౌదరి, గో ప్రేమికులు ఘనగాని రామచందర్‌గౌడ్, చొప్పదండి శ్రీదర్, శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ రాజకుమార్ పలువురు సందర్శించి గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోశాల నిర్వహణకు కమిటీ సభ్యులకు విరాళలను అందజేశారు. ఈ సందర్భంగా గోశాల కమిటీ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జంపాల దశరథ, కాడకంచి శ్రీనివాస్, గాజురాజు ప్రకాష్, ఖమ్మంపెల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అప్పగిస్తున్న కేంద్ర ప్రభుత్వం

## - సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

**తిరుమలగిరి జనవరి 7 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత ్వరంగ సంస్థలను కార్పోరేట్ వ్యక్తులకు అప్పనంగా అప్పగిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగారు ్జనరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జలాల్‌పురం గ్రామంలో సిపిఎం గ్రామశాఖ సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత ్వం ఎల్ఐసి, రైల్వే, ఓ డరేవులు వంటి ప్రభుత్వరంగ సంస్థలను ఆదాని, అంబానీవంటి కార్పోరేట్ సంస్థలకు అప్ప గించడం శోచనీయమన్నారు. నిత్యావసర ధరలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజి ల్ ధరలను పెంచి సామాన్య ప్రజలపైన ఆర్థిక భారాన్ని మోపిందన్నారు. కేంద్రంలోఉన్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజలందరు సంసిద్ధం కావాలని కోరారు. అదేవిధంగా అనంతారం గ్రామంలోని సిపిఎం కార్యాయాన్ని పరి శీలించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటి సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, బుర్రా శ్రీను, మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, గొర్రెల, మేకల పెంపకం దారుల జిల్లా అధ్యక్షులు కడెం లింగయ ్య, పల్లె సుదర్శనం, మిట్టపల్లి లక్ష్మి, వనం సోమయ్య, ఆవుల సోమయ్య పాల్గొన్నారు.



# రైతులను మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం

**నూతనకల్, జనవరి 07, ప్రభాతవార్త:**



సీఎం కేసీఆర్ ఎన్నికల హామీలో రైతులకు ఇచ్చిన మాటను పక్కన పెట్టి రైతులను మోసం చేస్తున్నారని వైయస్సార్ టిపి నియోజకవర్గ ఇన్చార్జి ఏపూరి సోమన్న అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో వైయస్సార్ టిపి మండల అద్యక్షులు ముత్యం రవి తండ్రి ముత్యం బిక్షం దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల మేనిపెస్టోలో ఇచ్చిన హామీలను అన్నింటిని విస్మరించి ప్రజలందరిని మోసం చేశారని, రానున్న ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్‌కు తప్పక బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, పరమేష్, రాములు, ప్రేమ్, కుటుంబ సభ్యులు యాదయ్య, వెంకన్న, యాకస్వామి, జనార్దన్, అనిల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

**మర్రిగూడ, జనవరి 07 ప్రభాతవార్త**



మండల వనరుల కేంద్రంలో శనివారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం 2023 సంవత్సర క్యాలెండర్‌ను మండల విద్యాశాఖ అధికారి గురువారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల శాఖ అధ్యక్షుడు శ్రీరమణ, ప్రధాన కార్యదర్శి కేశవ, రాష్ట్ర భాధ్యులు రవీందర్‌రావు, గౌరవాధ్యక్షులు మారయ్య, చంద్రశేఖర్, వీరయ్య, వేణు, వెంకటేష్, ప్రవీణ్‌కుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే జర్నలిస్ట్ సభను విజయవంతం చేయండి

**తిరుమలగిరి జనవరి 7 ప్రభాతవార్త**



8, 9, 10తేదీలలో హైద్రాబాద్‌లో జరిగే రాష్ట్రమహాసభలను విజయవంతం చేయాలని టియుడబ్ల్యుజెహెచ్-143 జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిడి సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ జ ర్నలిస్టుల సంక్షేమం కోసం తమ సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు అనేక సంక్షేమ ఫలాలు అందిం చిందన్నారు. జర్నలిస్ట్‌లకు హెల్త్‌కార్డులు, అక్రిడేషన్లు, కరోనా సమయంలో కరోనా భృతి అందించిన ఏకైక సంస్థ టియుడబ్ల్యు హెచ్ 143 అనా న్నరు. నేడు జరిగే ఈ సభకు జిల్లా నుండి, తుంగతుర్తి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కెటిఆర్ సభను విజయవంతం చేసిన టిఆర్ఎస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు

*హుజూర్‌నగర్ జనవరి 7 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ ప్రభుత్వమే దేశానికి, రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని క్యాంప్ కార్యా లయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 6వ తేదీన జరిగిన మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డిల చేతుల మీదుగా జరిగిన అభివృద్ధి, ప్రారంభోత్స వాల కార్య క్రమాలను విజయ వంతం చేసిన టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞ తలు తెలియజేస్తున్నామ న్నారు. అంతేగాకుండా సుమారు రూ.120 కోట్లతో శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేయడమే కాకుండా మరో రూ.100 కోట్ల అభివృద్ధికి నిధులు కేటాయించడం సంతోషంగా ఉందని, అందుకు నియోజకవర్గ ప్రజల తరపున మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో లేని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేయగలడు. తాను నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసా నని చెప్పడం హాస్యాస్ప దమన్నారు. కేంద్ర నిధులు అని బోర్డులు కనపడితే చాలు నేనే నిధులు తీసుకొస్తున్నానంటూ ప్రచారం చేస్తున్నారు. అభివృద్ధిలో పోటీ పడకుండా అసత్య ప్రచారాలతో మునిగి తేలుతునా న్నరని, నియోజక వర్గంలో ఎవరు నమ్మరని న్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి,బిఆ ర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిట్యా ల అమర్‌నాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, నాయకులు గెల్లి రవి, పెండెం శ్రీనివాస్, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థి

*హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 7 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ సంఘం సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన సాంఘిక శాస్త్రప్రతిభా పాటవ పరీక్షలో అమర వరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి టి.కృష్ణ తెలుగు మీడి యం విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమస్థానం సాధించాడు. విద్యా ర్థిని ప్రోత్స హించిన సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలు సిహెచ్.మంజులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్, పాఠశాల హెచ్‌ఎంసి కమిటి చైర్మన్ వీరస్వామి, ఉపాధ్యాయులు అత్తి వెంకటేశ్వర్లు, హనుమంతరావు, యాదగిరి, రశీద్, విజయనిర్మల,శ్రీనివా సరావు, బాల సైదులుచారి, అనసూయ వారిని అభినందించారు.

## బిఎన్ శతజయంతి వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

*తిరుమలగిరి జనవరి 7 ప్రభాతవార్త*



రేపు హైద్రాబాద్‌లో జరిగే సుందర య్య విజ్ఞానకేంద్రంలో భీమిరెడ్డి నర్సింహారెడ్డి శత జయంతి వార్షికోత్స వ సభను విజయవంతం చేయాలని ఆ సభ పోస్టర్లను ఎంసిపిఐయు ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద శనివారం ఆ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వెట్టిచాకిరివిము క్తి కోసం ఆనాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసిన మహనీయుడు భీమిరెడ్డి నర్సింహారెడ్డి అన్నారు. నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా భూస్వామి, పెత్తం దారుల ఆగడాలను తిప్పికొడుతూ పేద ప్రజలకు విముక్తికల్పించి న మహ నీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వరికొప్పుల వెంకన్న, కొత్తగట్టు మల్లయ్య, యాదగిరి, నలు గూరి రమేష్ తదితరులు పాల్గొనా న్నరు.

## కబడ్డీ క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

*నేరేడుచర్లటౌన్ జనవరి 7 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామ క్రీడాకారులకు బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు నందిపాటి హిందు జ విరాళం ఇచ్చిన దుస్తు లను టిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, జడ్‌పిటిసి రాపోలు నర్స య్యలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిల్లేపల్లి సహకారసంఘ చైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్, కల్లూరు గ్రామ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నందిపాటి గురవయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖాజా, టిఆర్ఎస్ నాయకులు బుడిగె నాగరాజు, మాతంగి ప్రశాంత్, క్రీడాకారులు పుల్లెంల వీరస్వామి, సంకబుడ్డి అనిల్, మేకపోతుల శంకర్, బుడిగె వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ అడ్మిషన్లకు చివరి అవకాశం

*నేరేడుచర్లటౌన్ జనవరి 7 ప్రభాతవార్త*

తెలంగాణ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ఈనెల 13 వరకు చివరి అవకాశంగా నేరేడుచర్ల ఉన్నత పాఠశాలలో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పాఠశాల కోఆర్డినేటర్ ఎల్.శ్రీనివాస్, సహాయ కోఆర్డినే టర్ నాగండ్ల నర్సింహారావులు శనివారం తెలిపారు. 10వ తరగతిలోపు చదువును మధ్యలో మానేసినవారు రికార్డ్ షీట్, ఆధార్‌కార్డు, పాస్‌ఫొటోలతో అడ్మిషన్లు పొందవచ్చని, ఇంటర్ అడ్మిషన్లు పొందేవారు 10వ తరగతి మెమో, టిసి, ఆధార్‌కార్డు, ఫొటోలతో అడ్మిషన్ పొందాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఫణిగిరిలో డ్రైనేజీ పనులు ప్రారంభం

*నాగారం, జనవరి 07, ప్రభాతవార్త:*



మండలంలోని ఫణిగిరి గ్రామంలో ఎస్సీ కాలనీలో ఎంపిటీసీ నిధులతో మంజూరైన డ్రైనేజీ పనులను శనివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ సహకారంతో పనిగిరి గ్రామం అభివృద్ధిం పథంలో నడుస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, సర్పంచ్ గట్టు నరసింహారావు, ఎంపిటీసీ జంపాల శోభరాజు, ఉపసర్పంచ్ నరేష్, గ్రామ వార్డు మెంబర్లు, గ్రామ నాయకులు శేఖర్‌రెడ్డి, జంపాల రాజు, ముదిగొండ లాజరు, కర్నె మాణిక్యం పెరుమాళ్ల జాన్‌వెస్లీ, పద్మయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి జనవరి 7 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఆలయంలో ప్రత్యేక పూ జలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోస్టల్ మేళా గ్రామ ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

### జడ్పిటీసీ మామిడి అనిత అంజయ్య



*పెన్‌పహాడ్, జనవరి 07, ప్రభాతవార్త:*

గ్రామ ప్రజలు పోస్టల్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ అఖిలరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పోస్టర్ మేళాను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ జమ రికరింగ్ డిపాజిట్ సుకన్య సమృద్ధియోజన పోస్టర్ జీవిత భీమా వంటి గ్రామీణ తపాలా జీవిత భీమా వంటి అకౌం ట్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తపాలాశాఖలలో అనేక పథకాలు చేపట్టడం జరిగిందని వాటి గ్రామ ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ అఖిలరెడ్డి, పంచాయితీ కార్యదర్శి రాజేష్, బొడ లింగయ్య, తపాలా శాఖ ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్‌లో అల్పాహారం

*నేరేడుచర్లరూరల్ జనవరి 7 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ అవర్‌లో అల్పాహారాన్ని షేక్ సుల్తానా అంది స్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు తెలిపారు. ఆమె గతంలో పాఠశాలలో పారిశుద్ధ్య పనులు చేసేది. ఆమె కూతురు 10వ తరగతి చదువు తున్నందున విద్యా ర్థులందరికీ అల్పాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణత సాధించాలన్నారు. నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి మండలాలకు చెందిన పలువురు దాతలు విద్యా ర్థులకు అల్పాహారం అందించడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ అల్పా హారాని్ని అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాసరావు, అశోక్‌కుమార్, శ్రీనివాస్, విజయ్‌కుమార్, యాదగిరి, సబియా, గుండు శ్రీనివాస్,కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నరసింహా స్వామి అలంకారంలో స్వామివారు

*యాదగిరిగుట్ట, జనవరి 07, ప్రభాతవార్త:*

యాదాద్రిలో అధ్యయనోత్స వాల సందర్భంగా చివరి రోజు శనివారం శ్రీ స్వామివారు శ్రీ నరసింహస్వామి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం తిరువీధులో స్వామివారి ఊరేగింపు సేవా కార్యక్రమం నిర్వహించగా భక్తులు దర్శించుకుని తరించారు. తన పట్ల అచంచలమైన భక్తి విశ్వాసం కలిసి ఉన్న వారిని తాను వెన్నంటి ఉండ సంరక్షిస్తానని స్వామి వారు ఈ అలంకార సేవలో భక్తులకు దర్శనమిస్తున్నాడట.



# ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు పోరాటాలకు సిద్ధం కావాలి

**..... ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్‌మాదిగ**

**..... జనవరి 11న బెంగులూరులో జాతీయ మహాజభ**



కేతేపల్లి ,7జనవరి,ప్రభాతవార్త: గత 8సంవత్సరాలుగా దేశాన్ని పాలించిన బిజెపి ప్రభుత్వం వల్ల మాదిగలకు మోసమే మిగిలిందని, ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ అన్నారు. శనివారం మండలంలోని జ్యోతి ఫంక్షన్‌హాల్‌లో వంగూరి రామన్న మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పిఎస్ మండల సదస్సులో గోవిందుమహేష్ మాదిగ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో హక్కుల కోసం పోరాడుతున్న సుదీర్ఘ కాలంగా నడుస్తున్న ఏకైక ఉధ్యమం ఎమ్మార్పిఎస్ మాత్రమేనని అన్నారు. నిజాయితి, నైతిక విలువలు లేని పాలకులవల్ల మాదిగ .ఆతి సమస్యలు పరిష్కారం కావడంలేదని , కేంద్రంలో అధికారం లోకి వస్తే వందరోజుల్లో వర్గీకరణ చేస్తామని హామి ఇచ్చాన బిజెపి నమ్మక ద్రోహం చేసిందని ఆరోపించారు. బిజెపిన తెలంగాణ ప్రజలు నమ్మవద్దని, ఎస్సీ వర్గీ కరణ కోసం మాదిగలు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటాలలో భాగంగా ఈనెల 11న బెంగుళూరులో ఎమ్మార్పిఎస్ జాతీయ మహాసభ నిర్వహిస్తున్నామని,మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నల్లగొండ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొండ జిల్లా ఇన్చార్జ్ బోడ సునీల్ మాదిగ, ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడ కందికంటి అంజయ్యమాదిగ, సీనియర్ నాయ కుడు వంగూరి ప్రసాద్‌మాదిగ, ఎమ్మార్పిఎస్ కో కన్వీనర్ ఇరిగి శ్రీశైలం మాదిగ, ఈఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొజ్జ వేణుగోపాల్‌మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి వంట ఆనంత్‌బాబుమాదిగ, ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటుకుల దేవేందం మాదిగ, ఎఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ కొల్లూరి హరీష్ మాదిగ, ఎమ్మార్పిఎస్ నకిరేకల్ మండల కన్వీనర్ పందుల వెంకట్ మాదిగ, వివిధ గ్రామాల నుండి మాదిగ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి దైద రవీందర్ పరామర్శ

నకిరేకల్,7జనవరి, ప్రభాతవార్త:



నకిరేకల్ పట్టణానికి చెందిన ధరావత్ మంగమ్మ, సీతారాములు కుమార్తె అనూష (20) రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దైద రవీందర్ శనివారం పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, 5వేల రూపాయల ఆర్థిఖ సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి యూసుఫ్, చెనగోని శేఖర్,నర్సింగ్ మహేష్, వంటెపాక నక్షత్, నాగరాజు, శ్రవణ్, దైద సురేష్; వెంకటేశ్, మదు, నవీన్, రవి, బక్కులు, సోములు, లక్ష్మయ్య, పందిరి సతీష్ తదితరులు ఉన్నారు.

# ప్రజా వ్యతిరేకవిధానాలను ఎండగట్టాలి

**..... జూలకంటి రంగారెడ్డి**




నకిరేకల్,7జనవరి, ప్రభాతవార్త: కేంద్రంలోని బిజెపి పార్టీ మోడి ప్రభుత్వం రైతు, కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజి శాసన సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. నకిరేకల్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన పార్టీ నియోజకవర్గ వి స్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలు పెంచడంవల్ల నిత్యావసర ధరలు ఆకాశాన్నంటాయని ఆవేధన వ్యక్తం చేశారు.దేశప్రజల సంపదలైన రైల్వేవిమానయానాలు,బొగ్గు గనులు టిలికాం ఎల్ఐసి తదితర ప్రభుత్వ సంస్థలను కారుచౌకగా అమ్ముడమేకాకుండా పన్నుల భారం మోపుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టడానికి లౌకిక ప్రజా తంత్ర వామపక్ష శక్తులు ఏకం కావలని అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి, మాట్లాడుతూ కొత్త పరిశ్రమలు ఏమో కాని ఉన్న పరిశ్రమలు మూయించి నిరుదోగ్య సమస్యలు పెంచాలని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు జిట్టా నగేష్ , బొజ్జ చిన వెంకులు, పింజర్ల సైదులు, రాచకొండ వెంకన్న, అవిశెట్టి శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ జెడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులకు అల్పాహారం

**..... లయన్స్‌క్లబ్**

నకిరేకల్,7జనవరి, ప్రభాతవార్త:




లయన్స్‌క్లబ్ ఆఫ్ నకిరేకల్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మున్సిపాలిటీలో గల జెడ్‌పి హెచ్ఎస్ లో పదవతరగతి విద్యార్థులకు క్లబ్ సభ్యులు కందాల ప్రేమ్‌నాథ్‌రెడ్డి ల్పాహార వితరణ గావించారు. ఈ కార్య క్రమంలో క్లబ్ అధ్యక్షులు మారిడి చంద్ర శేఖర్‌శెట్టి , ట్రెజరర్ కందాల వెంకట్ రెడ్డి, యన్నం శ్రీనివాస్,సీనియర్ సభ్యులు ఎస్. వెంకటేశ్వర్‌రావు, పాఠశాల ఉపాద్యాయులు యాట మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 9న కల్లుగీత సహకార సంఘం సమావేశం

నకిరేకల్,7జనవరి, ప్రభాతవార్త: నకిరేకల్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం ఈ నెల 9 సంఘం అధ్యక్షులు కొండ జానయ్య అధ్యక్షతన తాటికల్ రోడ్ నందు గల గౌడ సంఘం భవనంలో జరుగుంతుందని ఆసంఘం ప్రధాన కార్యదర్శి చనగాని రవిగౌడ్ ఒకన ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సభ్యులంతరూ విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

# బిజెపి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**.....బిజెపి**

చింతపల్లి,7జనవరి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా పార్టీ కార్యక్రమాలను ,పథకాలను డిజిటల్ రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమంలో భాగంగా శనివారం దేవరకొండ సాయి శివ గార్డెన్‌లో ఏర్పాటుచేసిన సభలో చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు శివ రమేష్ యాదవ్ భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా సరళ యాప్‌ను ప్రారంభించిన బూత్ స్థాయి బలోపేతం గురించి దిశా నిర్ధేశం చేశారు. ఈ సమావేశానికి బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మండల బిజెపి శక్తి కేంద్ర ఇన్చార్జులు గోపిడి అనిల్‌రెడ్డి, సముద్రాల నగేష్, బొడ్డు మహేష్ గౌడ్, సందుపట్ల రాజేష్ సాగర్, గొడుగు శ్రీనివాస్ యాదవ్, సంతోష్ నాయక్, వడ్లకొండ వెంకటేశ్,సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్ల బాషా నైపుణ్యాలు పెంపొందించాలి

**.... విద్యాధికారి అరుంధతి**

తిప్పర్తి ,7జనవరి,ప్రభాతవార్త:



ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిప్పర్తిలో మండల స్థాయి స్పెషల్ లిజార్డ్ అండ్ స్టోరీ టెల్లింగ్ పోటీలను మండల విద్యాధికారి కత్తుల అరుంధతి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్టా చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల విద్యార్థుల్లో ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలు పెరుగుతాయని, స్పెల్లింగ్ తప్పులు లేకండా రాయడం , కథలు చెప్పడం వంటి నైపుణ్యాలు పెంపొందుతాయని అన్నారు. అనంతరం ఆమె ఆంగ్ల బాష ఉపాద్యాయులతో కలిసి ప్రశ్న పత్రాన్ని విడుదల చేశారు. ఈ పోటీలలో గెలుపొందిన వారు ఈనెల 12నజరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలోఇన్చార్జ్ హెచ్ఎం మంజులతారెడ్డి, ఉపాద్యాయులు నూనె విష్ణు, బైరం శ్రీనివాస్,నర్రా దామోదర్‌రెడ్డి, జ్యోతిర్మయి, చిటుప్రోలు సదానందం ,తదితరులు పాల్గొన్నారు.

# క్లస్టర్‌స్థాయి ఆటలపోటీలు ముగింపు

చింతపల్లి,7జనవరి, ప్రభాతవార్త:



చింతపల్లి మండల కేంద్రంలోని డాక్టర్ అలుక జైహింద్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నుండి యువజన, మహిళా మండలి ఆధ్వర్యంలో జరుగుతున్న క్లస్టర్ స్థాయి ఆటల పోటీలు శనివారం తో ముగిశాయి. ఈ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి ఆర్.దస్రునాయక్ , కళాశాల ప్రిన్సిపాల్ వి. భాను నాయక్, మహిళా మండలి సభ్యురాలు వెంకటమ్మ బభుమతులను అందజేశారు. ఈ సందర్భంగా డిఇవో భవిష్యత్తులో జరగబోయే పరీక్షలపై తగు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గీతా రాణి, రామస్వామి, వాసురామ్,నరసింహ, హైమావతి, లింగస్వామి, ప్రభాకర్‌రెడ్డి, సునీత, అంజయ్య, లావణ్య, కాంతయ్య, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

తిప్పర్తి ,7జనవరి,ప్రభాతవార్త: సాంఘిక శాస్త్ర జిల్లా స్థాయి పోటీ పరీక్షల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జెరిపోతుల శివ ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పరీక్షలకు ఎంకయ్యాడు,శనివారం నల్లగొండ పట్టణంలోని కోమటిరెడ్డిప్రతీక్ జూనియర్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షలో శివ ఉత్తమ ప్రతిభ కనబరి,ఇ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల ప్రధానోపాద్యాయులు వెంకటమ్మ, ఉపాద్యాయులు సదానంతం, దమోదర్‌రెడ్డి, భిక్షపతి ,చక్రధర్, మంజులతారెడ్డి ,హెమిమా, అంజలి దేవి, జ్యోతిర్మయి, అభినందనలు తెలిపారు.



# ఆర్డీవో కార్యాలయం ఎదుట గ్రామస్తుల ధర్నా

*కోదాడ రూరల్, జనవరి 07 (ప్రభాతవార్త)*

స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన గ్రామస్తులు శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తూమాటి వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ 2006-07 సంవత్సరంలో ఇందిరమ్మ ఆదర్శ గ్రామం పథకంలో భాగంగా మండల పరిధిలోని గుడిబండ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేశారని తెలిపారు. గ్రామంలో వసతి లేని 341 మందికి 11 ఎకరాల భూమి అవసరమవుతుందని గుర్తించి గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 120లో నాలుగు ఎకరాల 17 కుంటల భూమిని గుర్తించారని తెలిపారు. అందులో రెండు ఎకరాల భూమిని ప్రభుత్వం పల్లె ప్రకృతి వనం కింద కేటాయించినట్లుగా తెలిపారు. మిగిలిన రెండు ఎకరాల 17 కుంటల భూమి సర్వే నెంబర్ 429లో ఆరు ఎకరాల 17 కుంటల భూమిని చట్టప్రకారం సేకరించి 10 సంవత్సరాలు కావస్తున్నా ఇంత వరకు పేదలకు భూమి పంపిణీ చేయలేదని వారు వాపోయారు. ప్రభుత్వం ప్రస్తుతం ప్రతి లబ్దిదారుడికి ఇంటి నిర్మాణానికి రూ. 3 లక్షలు ఇస్తామని మభ్యపెడుతుందని ఇది సమంజసం కాదని, పాత ప్రకారమే భూమిని పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిఏవో దేవకరుణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కాలతిరిపి నాగయ్య, ప్రేమ్‌చంద్, ఎస్‌కె జానిమియా, నూకతొట్టి రాందాస్, బంగారు దుర్గ, ఒరుగంటి రామకృష్ణారెడ్డి, పులి రాజారావు, పుచ్చకాయల రవి, ఊదర మరియమ్మ, పసుపులేటి సావిత్రి, నాగరాజు, భూక్యా నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.




# స్టోరీ టెల్లింగ్, స్పెల్ విజార్డ్ పోటీలు

*అనంతగిరి, జనవరి 07 (ప్రభాతవార్త)*

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఎల్టా ఆధ్వర్యంలో మండల స్థాయి స్టోరీ టెల్లింగ్, స్పెల్ విజార్డ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు మండల ఎల్టా కన్వీనర్ మంత్రిప్రగడ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్టా జిల్లా జాయింట్ సెక్రటరీ పొనుగోటి కోటయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్ల భాషపై ఉన్న భయాన్ని పోగొట్టుకోవడానికి, ఆంగ్ల భాషాభివృద్ధి చేసుకోవడానికి ఈ పోటీలు బాగా ఉపయోగపడతాయన్నారు. మొత్తం మీద విద్యార్థులు ఆంగ్ల భాషపై మంచి పట్టు సాధించడానికి ఇవి చాలా ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో సలీం షరీఫ్ మాట్లాడుతూ ఇలాంటి పోటీల వలన విద్యార్థుల్లో ఆంగ్ల భాష పట్ల భయం పోయి ఆంగ్లం మాట్లాడడం, చదవడం, రాయడం బాగా అభివృద్ధి చేసుకుంటారన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయ్, రమేష్, విజయలక్ష్మి, లక్ష్మీనర్సయ్య, శ్రీనివాసరావు, రామతులసి, కైగురు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

*నడిగూడెం, జనవరి 07 (ప్రభాతవార్త)*



పిఆర్‌టియు ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు మండల అధ్యక్ష, కార్యదర్శులు కాంపెల్లి గోపిరెడ్డి, బాణోతు నాగేశ్వరరావులు మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్‌టియు నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టకుండా ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మాజీ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు సామినేని శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షుడు శౌరి, మండల అసోసియేట్ అధ్యక్షుడు సాధు బ్రహ్మానందం, మండల మహిళా ఉపాధ్యక్షురాలు శైలజ, శ్రీకళ, ప్రధానోపాధ్యాయులు శోభన్‌బాబు, తుమ్మల నరేష్, శ్రీనివాసరావు, మిరాజుద్దీన్, ఎరగాని వెంకన్న, వీసాల కోటయ్య, పందిరి శ్రీధర్‌రెడ్డి, రాజ్యలక్ష్మి, సునీత, ఖనీజ్, ఫాతిమా, నవ్యశ్రీ, సత్యనారాయణ, పర్వతాలు, సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

# వివాహ కానుకగా ఆర్థిక సహాయం అందజేత

*కోదాడ రూరల్, జనవరి 07 (ప్రభాతవార్త)*




కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని టిఆర్ఎస్‌కెవి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీం పేర్కొన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని పేద కుటుంబానికి చెందిన పండ్ల వ్యాపారస్తురాలు షేక్ మున్నీ కూతురు వివాహం సందర్భంగా ఆ సంఘ సంక్షేమ నిధి నుండి రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని వివాహ ఖర్చుల నిమిత్తం వారి కుటుంబానికి అందజేసి మాట్లాడారు. పండ్ల వ్యాపారస్తులందరూ ఐక్యంగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. పట్టణంలోని ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా రోడ్డుకు దూరంగా ఉంటూ పోలీస్ వారికి సహకరిస్తూ వ్యాపారాలు చేసుకోవాలన్నారు. సమస్యలు ఏమున్నా తన దృష్టికి తీసుకువస్తే తప్పక పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ సలీమా, షేక్ బషీర్, షాహీన్, మున్ని తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్‌లో టాస్క్ శిక్షణా తరగతులు

*కోదాడ టౌన్, జనవరి 07 (ప్రభాతవార్త)*

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో బిటెక్ తృతీయ సంవత్సరం సిఎస్ఈ, ఈఈఈ, సివిల్ విభాగం విద్యార్థులకు శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. టాస్క్ నిపుణులు వి. రాకేష్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు రీజనింగ్, అర్థమేటిక్ వంటి వివిధ పోటీ పరీక్షలలో అవసరమయ్యే పద్ధతులను విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు, అకాడమిక్ డైరెక్టర్ నాగార్జునరావు, కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, టాస్క్ కళాశాల కోఆర్డినేటర్ ప్రవంతి, వివిధ విభాగాధిపతులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# టిపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

*అనంతగిరి, జనవరి 07 (ప్రభాతవార్త)*



మండల కేంద్రంలో శనివారం టిపిటిఎఫ్ క్యాలెండర్‌ను త్రిపురవరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు తల్లాడ శ్రీనివాసరావు, శాంతినగర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సుజాతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పొనుగోటి కోటయ్య మాట్లాడుతూ ఏడు సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు, నాలుగేళ్లుగా బదిలీలు లేవన్నారు. వెంటనే ప్రభుత్వం ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీల షెడ్యూలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు భారతి, మంత్రిప్రగడ శ్రీనివాసరావు, హరినాథ్, విజయ్, లక్ష్మీనర్సయ్య, రమేష్, సురేష్‌లు పాల్గొన్నారు.

# బడి బయట విద్యార్థుల సమగ్ర సర్వే


*నడిగూడెం, జనవరి 07 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని తెల్లబెల్లి కాంప్లెక్స్ పరిధిలోని ఎఖ్లాస్‌ఖాన్‌పేట తండాలో బడి బయట విద్యార్థుల సమగ్ర సర్వే కాంప్లెక్స్ సిఆర్‌పి నందిగామ రామారావు ఆధ్వర్యంలో శనివారం తండా మొత్తం తిరిగి సర్వే నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఆదేశాల ప్రకారం జనవరి 6వ తేదీ నుండి 18 వరకు బడి బయట పిల్లల సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. దాంట్లో భాగంగా బడికి వెళ్లకుండా ఇంటి వద్ద ఉండే విద్యార్థులను కలిసి పాఠశాలకు ప్రతి రోజు వెళ్లి మంచిగా చదువుకోవాలని తెలియజేశారు. తండాలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్, గ్రామస్తులు రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్టా ఆధ్వర్యంలో స్టోరీ టెల్లింగ్, స్పెల్ విజార్డ్ పోటీలు

*నడిగూడెం, జనవరి 07 (ప్రభాతవార్త)*



స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఎల్టా) ఆధ్వర్యంలో 8,9వ తరగతి విద్యార్థులకు స్టోరీ టెల్లింగ్, స్పెల్ విజార్డ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ ఆంగ్ల భాష ప్రాధాన్యతను గుర్తించి పాఠశాల స్థాయి నుండే ప్రతి ఒక్కరు ఆంగ్ల భాష నందు ప్రావీణ్యం పొందాలని, ఆంగ్ల భాషపై పట్టు సాధిస్తే అంతర్జాతీయ రంగాలలో రాణిస్తారని ఆ దిశగా విద్యార్థులు ప్రయత్నం చాలన్నారు. న్యాయనిర్ణేతలుగా నవీన్‌కుమార్, రాజ్యలక్ష్మి, మిరాజుద్దీన్‌లు వ్యవహరించారు. స్టోరీ టెల్లింగ్‌లో ప్రథమ బహుమతి షేక్ నాజ్మీన్, ద్వితీయ బహుమతి హఫీజా, స్పెల్ విజార్డ్‌లో ప్రథమ బహుమతి గుండోజు సంతోష్, ద్వితీయ బహుమతి దంతాల సాయికుమార్‌లు సాధించారు. గెలుపొందిన విద్యార్థులకు జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు ఆర్థిక సహకారంతో డిక్షనరీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, ఎల్టా మండల కన్వీనర్ యలమర్తి శౌరి, కోకన్వీనర్ డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు బ్రహ్మానందం, వేజు కనకమ్మ, ఎన్ఎస్ఆర్ రాజు, ఖనీజ్ ఫాతిమా, సిరాజుద్దీన్, వెంకటేశ్వర్లు, సునీత, షాకీర్‌బేగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సై,కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలి

*భువనగిరి టౌన్, జనవరి 07 ప్రభాతవార్త :*

ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్ మాట్లాడుతూ ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షల్లో అనేక అవకతవకలు జరిగాయని అభ్యర్థులు అనేక రకాలుగా మానసిక వేదనకు గురవుతున్నారన్నారు. ప్రశ్నపత్రంలో తప్పిదాలు వచ్చాయని దాని ద్వారా లక్షలాది మంది అభ్యర్థుల జీవితాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ఈవేంట్స్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో పెంచడం జరిగిందని, పాత పద్దతిలోనే కొనసాగించి రన్నింగ్‌లో అర్హత పొందిన అభ్యర్థులందరికీ మెయిన్స్ పరీక్షకి అవకాశం కల్పించాలని కోరారు. ప్రాథమిక పరీక్షలో తప్పుగా వచ్చిన ఏడు ప్రశ్నలకు మార్కులు కలపాలని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయని పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు కంబాల వెంకటేశ్, అనంతుల నరసింహా, కంబాల రాజు, కోల హరీష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సాయి, బంగారి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి :ఎమ్మెల్సీ

*భువనగిరి టౌన్, జనవరి 07 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నారు. ఈ నెల 8వ నుండి 10వ తేది వరకు రాష్ట్ర రాజదానిలో జరగబోయే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (టియుడబ్ల్యూజె) రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్‌ను శనివారం ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. వార్తల సేకరణలో వాటిఇ ప్రచురించడంలో జర్నలిస్టుల కృషి మరువలేనిదని అన్నారు. గత ప్రభుత్వాలకంటే నేడు తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో జరగబోయే మహాసభలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, సభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో టియుడబ్ల్యూజె(హెచ్-143) జిల్లా నాయకులు జూకంటి అనీల్, జాన్సన్, దుడక రామకృష్ణ, కేతావత్ తిరుపతి నయక్, ఉపెందర్‌రెడ్డి, శ్రీహరి,



కందుల శ్రీనివాస్, ఇంతియాజ్, ఇస్తియాక్, గోవర్దన్‌చారి, శకృనాయక్, శ్రీహరి, శేఖర్, చంద్రం, శివ, శ్రీశైలం, రాజు, నరసింహ, జాకీర్, దిలీప్, బాలరాజు పాల్గొన్నారు.

# ముగిసిన ఉపాద్యాయుల శిక్షణ కార్యక్రమం

*భువనగిరి టౌన్, జనవరి 07 ప్రభాతవార్త :*

రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ బెంగుళూర్ వారి ఆద్వర్యంలో రెండు బ్యాచులలో జరిగిన ఉపాద్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కె.నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులను ఈ పోటీల ప్రపంచంకు అనుగుణంగా తీర్చిదిద్దాలని, అందుకు ఉపాద్యాయులు శాస్త్ర,సాంకేతిక రంగాలలలో సుస్థిర అభివృద్ధికై పరిశోధనలు చేయాలని, జాతీయ స్థాయి సంస్థలలో సెమినార్లు, రీసెర్చ్ పేపర్లు ఇవ్వాలని, అందుకు వృత్యంతర శిక్షణలు ఉపయోగపడతాయని అన్నారు. శాస్త్రీయ ఆలోచనలు పెంపొందేలా ఉపాద్యాయులు బోధించాలని, అందుకు ఉపాద్యాయులు సబ్జెక్ట్‌పై నిరంతరం ఆప్డేట్ ఉండాలని అన్నారు. ఉపాద్యాలు పాపులర్ సైన్స్ ద్వారా విద్యార్థులకు పాఠాలు నేర్పాలని, విద్యార్థులు సైంటిస్టులుగా ఎదిగేలా వారిని ప్రోత్సహించాలని రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ మెంబర్, ప్రముఖ సైన్స్ సాహిత్య రచయిత్రి చాగంటి కృష్ణకుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో 200 మంది జిల్లా ప్రాథమిక, ఉన్నత పాఠశాలల సైన్స్ ఉపాద్యాయులు, జూనియర్ కళాశాలల అద్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వారికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నదని ఉపాద్యాయులు పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో ఉపాద్యాయులు రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ నుంచి జయ తీర్థారావ్, రిసోర్స్ పర్సన్‌లు పద్మప్రభు, పీర్యావలి, కరీమా, సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి భరణి కుమార్, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# రాంనగర్ మురికినీటి సమస్యకు పరిష్కారం చూపించాలి

*భువనగిరి టౌన్, జనవరి 07 ప్రభాతవార్త :*

పట్టణంలోని రాంనగర్‌లో మురికి నీళ్ల సమస్య పరిష్కరించమని గత మూడు రోజులుగా రాంనగర్ ప్రజలు ఆందోళన చేస్తున్నా మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, మున్సిపల్ కమీషనర్‌లకు చీమ కుట్టినట్లు కూడాలేద లేదని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్ విమర్శించారు. శనివారం ఆయన రాంనగర్ మొత్తం పర్యటించి కాలనీలో విపరీతమైన మురికి నీటి సమస్య ఉందని, గత మూడు రోజులు నుండి వార్డు యువకులు, ప్రజలు, మహిళలు ఇంత పెద్దఎత్తున పోరాటం చేస్తున్నాకూడా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరమని పేర్కొన్నారు. నిత్యం దుర్వాసన, క్రిమికీటకాలు, దోమలు, ఈగలతో అనారోగ్యాల పాలవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాంనగర్ మురికి నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కైరంకొండ వెంకటేశ్, వడిచర్ల లక్ష్మికృష్ణ యాదవ్,



సలావుద్దిన్, వార్డు నాయకులు బల్లెం శ్రీరాములు, సాల్వేరు ఉపెందర్, వడపర్తి సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, మాటూరు బాలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎంఆర్‌పిఎస్ రాష్ట్ర సదస్సుకు తరలిరండి

*భువనగిరి టౌన్, జనవరి 07 ప్రభాతవార్త :*




భువనగిరి నియోజకవర్గ ఎంఆర్‌పిఎస్ టిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశ సమీక్ష వూట్ల యాదగిరి ఆద్వర్యంలో స్థానిక రహదారి బంగ్లాలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చింతల శంకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ చట్టబద్దత కల్పించాలని, డప్పు,చెప్పు పెన్షన్ అమలు చేయాలని ఈ నెల 9న కరీంనగర్‌లో జరుగు రాష్ట్రస్థాయి సదస్సుకు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో మహిళ అధ్యక్షురాలు సురుపంగ సుగుణ మాదిగ, కోట సుధాకర్ మాదిగ, ముడుగుల రామచంద్ర మాదిగ, ముడుగుల సీతారాములు మాదిగ, కొండాపురం శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.


# క్యాలెండర్ ఆవిష్కరణ

*భువనగిరి టౌన్, జనవరి 07 ప్రభాతవార్త :*



శ్రీపచ్చలకట్ట సోమేశ్వర స్వామి ఆలయ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ కాలేరు లక్ష్మణ్, పార్టీ పట్టణ అద్యక్షులు ఏవి.కిరణ్, రచ్చ శ్రీనివాస్, ఇట్టబోయిన గోపాల్, పండు, భాగాత్, రాజేష్, వినోద్, సురేష్, నితీష్, నాగు తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖానా పనులు పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



*భువనగిరి టౌన్, జనవరి 07 ప్రభాతవార్త :*

బస్తి దవాఖానాల నిర్మాణ పనులు 15 రోజుల్లోపు పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌తివారి మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డిని ఆదేశించారు. భువనగిరి పట్టణంలో హనుమాన్‌వాడ, తారకరాంనగర్, ఇందిరానగర్‌లలో మంజూరైన మూడు బస్తీ దవఖానాల పనులను ఆయన శనివారం పరిశీలించారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హైజ్ వద్ద నిర్మిస్తున్న సమీకృత వెజ్,నాజ్‌వెజ్ మార్కెట్ పనులను పరిశీలించారు. 95 శాతం పనులు పూర్తయిన మార్కెట్లో కాంపౌండ్‌వాల్, గ్రీనరీ ఏర్పాటుతో ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పెద్ద చెరువు వద్ద లవ్ భువనగిరి లోగో పాయింట్, పచ్చదనం ఏర్పాట్లను పరిశీలించారు.

# ముస్లిం జేఏసి విస్తృత స్థాయి సమావేశం

*భువనగిరి టౌన్, జనవరి 07 ప్రభాతవార్త :*

స్థానిక షాదిఖానాలో భువనగిరి ముస్లిం జేఏసి యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత స్థాయి సమావేశం గౌరవ అద్యక్షులు సయ్యద్ అహ్మద్, అఫ్జల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జేఏసి నాయకులు మాట్లాడుతూ ముసి ్లంల హక్కుల కోసం జేఏసి జిల్లా వ్యాప్తంగా పనిచేస్తుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుతా ్వల నుండి వివిధ పథకాల ద్వారా వచ్చే నిధులను నిరుపేద కుటుంబాలకు అందే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. ముస్లింలకు విద్య, ఉద్యోగ, సామాజికంగా, ఆర్థికంగా ఎదిగేందుకు ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ముందుంటుందని అన్నారు. ముస్లింల సమాజ అభివృద్ధి కోసం పాటుపడని ప్రభుత్వాలకు వచ్చే ఎలక్షన్‌లో గుణపాఠం చెప్పమని తెలిపారు. ముస్లింలకు కల్పించాల్సిన 12 శాతం రిజర్వేషన్‌లు కూడా తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షలంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అబేద్‌అలీ, జావిద్‌ఖాద్రి, శేక్ హమీద్ పాశ, ఎండి ఇస్తియాక్ అహ్మద్, ఎండి.ముజీబ్, ఎండి.ఇంతియాజ్ అహ్మద్, ఎండి.షానూర్,



ఎండి.అవేజ్ చిస్తీ, ఎండి.పప్పు, ఎండి.సలవుద్దీన్, ఎండి.మోయిన్, ఎండి.కాజమ్, ఎండి.ఇబ్రహీం, ఎండి.షరీఫ్, ఎండి.రషీద్, ఎండి.ఆమెర్, ఎండీ షహేబాజ్ శేఖ్, జానిమియా, షేఖ్ హనీఫ్, ఎండి. మైసన్, ఎండి.రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీలు



*భువనగిరి టౌన్, జనవరి 07 ప్రభాతవార్త :*

రోటర్లీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ మరియు వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి వారి సంయుక్త ఆద్వర ్యంలో శ్రీగ్ధ ఇంఫ్రా ప్రాజెక్ట్స్ వారి సౌజన్యంతో సంక్రాంతి ముత్యాల ముగ్గుల పోటీలను నల్లగొండ రోడ్ శ్రీగ్ధ ఇంఫ్రా ప్రాజెక్ట్స్ వద్ద నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో దాదాపు 150 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీగ్ధ ఇన్ఫ్రా ప్రజెక్ట్స్ ఛైర్మన్ దుంబాల విజేందర్‌రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతిని ప్రోత్సహించే కార్యక్రమాలు చేస్తున్న రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్, వాసవి క్లబ్ వారి సేవలను కొనియాడారు. పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ సెంట్రల్ అధ్యక్షులు సద్ది వెంకట్‌రెడ్డి, వాసవి క్లబ్ అధ్యక్షులు తాటిపల్లి రవీందర్, రోటరీ అసిస్టెంట్ గరవ్నర్ గడ్డం జ్ఞానప్రకాష్‌రెడ్డి, వాసవి కల్బ్ ఇంటర్నేషనల్ కార్యదర్శి ఇరుకుల రామకృష్ణ, రోటరీ క్లబ్ కార్యదర్శి పకీర్ కొండల్‌రెడ్డి, వాసవి క్లబ్ కార్యదరి ్శ సిగ్గుల చంద్రశేఖర్, రోటరీ కోశాధికారి హనీఫ్ మేమన్, వాసవి క్లబ్ కోశాధికారి మితింటి బాస్కర్, జిల్లాల కొండల్‌రెడ్డి, గుమ్ముల మల్లేశ్, బుస్సా రమేష్, సభ్యులు పోలి శంకర్‌రెడ్డి, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, యాస్సి ఉపెందర్, చిలకూరి వెంకట్‌రెడ్డి, ఇటిక్యాల లావణ్య, గడ్డం జ్యోతి, గోదా కల్పన, స్పందన, శ్రీగ్ధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పోలింగ్ బూత్ కమిటీల సమ్మేళన సమావేశం

*భువనగిరి టౌన్, జనవరి 07 ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ గార్డెన్స్‌లో భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ ఆద్వర్యంలో బిజెపి పోలింగ్ బూత్ కమిటీల సభ్యుల సమ్మేళన సమావేశాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భువనగిరి అసెంబ్లీ పాలక్, ఉమ్మడి మెదక్ జిల్లా మాజి జెడ్పిచైర్మన్ మాసాన్గారి బాలయ్య, జిల్లా ఇంచార్జ్ నందకుమార్‌లు మాట్లాడుతూ ఉద్యోగ భర్తీలు చేయకుండా కేసిఆర్ నిరుద్యోగ సమస్యను పెంచి కాలయాపన చేస్తున్నాడని, పోలీస్ ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఈవెంట్‌లలో లాంగ్‌జంప్ కొలతలు పెంచి విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని, ఈవెంట్స్‌లో క్వాలిఫై కాలేకపోయారని, అదేవిధంగా రా ష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇండ్ల పథకాలు అమలు విషయంలో విఫలమైందని అన్నారు. ఇప్పుడు దళితబంధు అని కొత్త నాటకం ఆడుతుందని, రాష్ట్రంలో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలు బిజెపి చేసిందని అన్నారు. ప్రతీ బిజెపి కార్యకర్త పార్టీ బలోపేతానికి సైనికునివలే పనిచేయానలి తెలంగాణలో బిజెపి అధికారంలోకి తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం బాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, సిఎన్



రెడ్డి, కౌన్సిలర్‌లు మాయ దశరథ, రత్నపురం బలరాం, నల్లమాస సుమా, జనగాం కవిత, ఉదరి లక్ష్మి సతీష్, ఉదయగిరి విజయ్‌కుమార్, జిల్లా కమిటి చందా మహేందర్ గుప్త, పట్టణ అద్యక్షులు పాదరాజు ఉమాశంకర్‌రావు, మంగు నరసింహరావు, శివకుమార్, ఆకుతోట రాము, నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన పాటిమట్ల విద్యార్థులు

*మోత్కూర్, జనవరి 07 ప్రభాతవార్త :*

తెలంగాణ సోషల్ ఫోరం ఆద్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన జిల్లాస్థాయి ప్రతిభా పోటీల్లో పాటిమట్ల విద్యార్థి ఎం.ముఖేష్ ద్వితియ బహుమతి సాధించినట్లు పాఠశాల సాంఘీక శాస్త్ర ఉపాద్యాయులు టి.కృష్ణయ్య తెలిపారు. టీచర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన మండలస్థాయి ఇంగ్లీష్ స్పెల్లింగ్ విజార్డ్, స్టోరి టెల్లింగ్ కాంపిటీషన్ పోటీల్లో పాటిమట్ల విద్యార్థి కాసగాని పూజ ద్వితీయ బహుమతి, సుంకరబోయిన నరేష్ ప్రోత్సహక బహుమతులు అందుకున్నట్లు ఆంగ్ల ఉపాద్యాయురాలు సిహెచ్ సప్న తెలిపారు. సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాద్యాయులు అగ్గి రాములు, లింగమల్లు, నాగలక్ష్మి, వీరాచారి, నరేష్, ఉప్పలయ్య, రామానుజమ్మ, కృష్ణవేణి అభినందనలు తెలిపారు.



# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

*భువనగిరి టౌన్, జనవరి 07 ప్రభాతవార్త :*



పట్టణంలోని పహడినగర్‌కు చెందిన అంజుమారాకు రూ.19,500 సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కాగా ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి శనివారం తన నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అహ్మద్, నయీమ్, మురళికృష్ణ, అహ్మద్ బబ్బు, అజీమ్‌ఖాన్, రిజ్వాన్, ఫహీం, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటీజన్స్ భవననిర్మాణంకు విరాళం



*బీబీనగర్, జనవరి 07 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సీనియర్ సిటీజన్ భవనం కోసం టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్‌రెడ్డి రూ.లక్ష విరాళాన్ని శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సీటిజన్స్ నాయకులు సత్యనారాయణ గౌడ్, అంజనేయులు శర్మ, టి.సత్యనారాయణ, లింగారెడ్డి, సత్తిరెడ్డి తదితరులు ఉన్నారు.

# రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



*బీబీనగర్, జనవరి 07 ప్రభాతవార్త :*

మండల రెడ్డి సంక్షేమ సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గోలి పింగల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘం ఆద్వర్యంలో విద్యార్థులకు, రెడ్డి పేద ప్రజలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కంకనాల లింగారెడ్డి, కోశాధికారి పిసరి రవీందర్‌రెడ్డి, మదుసూదన్‌రెడ్డి, కొలను దేవేందర్‌రెడ్డి, లింగారెడ్డి, కిషన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, నర్సిరెడ్డి, జంగారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మోత్కూర్‌లో ఈఎల్‌టిఏ మండలస్థాయి పోటీలు

**మోత్కూర్, జనవరి 07 ప్రభాతవార్త :**

3యాదాద్రి భువనగిరి జిల్లా ఇంగ్లీష్ లా ్యంగువేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆదేశానుసారం మోత్కూర్ మండల శాఖ ఆద్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూర్ నందు ఆంగ్ల స్పెల్లింగ్ మరియు స్టోరి టెల్లింగ్ పోటీలను శనివారం నిర్వహించారు. ఈ పోటీలను స్థానిక ఉన్నత పాఠశాలను ప్రధానోపాద్యాయులు టి.అంజయ్య, ఈఎల్‌టిఏ జిల్లా కార్యవర్గ సభ్యులు బందారపు దుర్గాప్రసాద్, మండల బాధ్యులు రాంప్రసాద్ ప్రారంభించారు. ఈ పోటీల్లో స్పెషల్ విగార్డులో సిహెచ్ తేజశ్రీ మోత్కూర్ ప్రథమ బహుమతి, కె.పూజ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాటిమట్ల ద్వితీయ బహుమతి, స్టోరి టెల్లింగ్‌లో బి.అర్జున్ ప్రథమ బహుమతి, సిహెచ్ తేజశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ బహుమతి సాధించారు. ఈ నెల 22వ తేదిన జిల్లాస్థాయిలో జరుగు పోటీలకు ఎంపికైనట్లు నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకటయ్య, మండల శాఖ అధ్యక్షులు గావె వెంకటేశ్వర్లు, దాచారం ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, దత్తప్పగూడెం ప్రధానోపాద్యాయులు ప్రమోద్‌కుమార్, పాటిమట్ల ఆంగ్ల ఉపాదా ్యయుని స్వప్న, బుజులాపురం ప్రధానోపాద్యాయులు టి.రవి పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు.

# 143 రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**మోత్కూర్, జనవరి 07 ప్రభాతవార్త :**



టియుడబ్ల్యూజె హెచ్-143 రాష్ట్ర మహాసభల పోస్టర్లను యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు పంగ నర్సింగరావు శనివారం మోత్కూర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు మోత్కూర్ ప్రదీప్ శర్మ, ఊదులూరి కృష్ణ, మండల నాయకులు గౌలికర్ యుగేందర్, కూరెళ్ల వెంకట్, అవిశెట్టి యాదగిరి, కూరెళ్ల విష్ణు, గోపాల్‌దాస్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# యువత చేడు అలవాట్లకు బానిసలు కాకూడదు

**వలిగొండ, జనవరి 07 ప్రభాతవార్త :**

యువజన సంఘాల ఏర్పాటు వల్ల యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ఉండేందుకు ఎంతో దోహదపడతాయని యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్‌రెడ్డిలు అన్నారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎఫ్ఎస్‌సిఏ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన యువజన క్రీడలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎఫ్ఎస్‌సిఏ ఏర్పాటుచేసి 40 సంవత్సరాలుగా అనేక సేవా, సంస్కృతిక, క్రీడలు నిర్వహించి యువతను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం రావుల బ్రదర్స్ సౌజన్యంతో ఎఫ్ఎస్‌సిఏ ఆద్వర్యంలో 7,8,9 తేదీల్లో నిర్వహించే క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు, పీఈటిలకు, శిక్షకులకు స్థానిక సాయిగణేష్ ఫంక్షన్ హాల్‌లో మూడు రోజుల పాటు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమలో ఎంపిపి నూతి రమేష్‌రాజు, జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, వైస్ ఎంపిపి బి.ఉమాబాలనర్సింహ, స్థానిక సర్పంచ్ బొల్ల లలిత శ్రీనివాస్, ఎంపిటిసిలు పలుసం రమేష్, కుదారపు యశోద కొమురయ్య, పల్లెర్ల బాగ్యమ్మ రాజు, ఎఫ్ఏసిఏ వ్యవస్థాపక అధ్యక్షులు పబ్బు ఉపెందర్ బోస్, ఎఫ్ఎస్‌సిఏ సభ్యులు, క్రీడాకారులు, వ్యాయామ ఉపాద్యాయులు వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ముదిరాజ్ కుటుంబానికి చేయూత



**డిండి, జనవరి 7 ప్రభాతవార్త**

ఇటీవల మృతిచెందిన డిండి మండలకేంద్రానికి చెందిన కొలువుల కృష్ణయ్యముదిరాజ్ కుటుంబానికి ముదిరాజ్ సంఘం చేయూతనిచ్చింది. ఆయన కుటుంబానికి శనివారం డిండి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గిరమోని శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూ.15వేల ఆర్థిక సహాయాన్ని సంఘం తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పోలం శ్రీను, కోశాధికారి బలమూరు సాయిబాబా, ఆడిటర్ కటికర్ల కరుణాకర్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# వైద్య శిభిరాలు నిర్వహించడం అభినందనీయం

**గుండాల, జనవరి 07 ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు వైద్య సేవలు అందించడానికి ఆశయం అండ్ అప్ఓప్ వారి ఆద్వర్యంలో వైద్య సేవలు నిర్వహించడం అభినందనీయం అని మాజి డిసిసి డైరెక్టర్ మరిపడిగ సర్పంచ్ దుంపల శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన మరిపడగ గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిభిరంలో పాల్గొని మాట్లాడారు. నిరుపేదలకు కార్పోరేట్‌స్థాయి వైద్య సేవలు అందించేందుకు వైద్య నిర్వహకులు ముందుకు రావడం అభినందనీయమని కొనియడారు. ఈ వైద్య శిభిరంలో దంత, బీసి, షుగర్, ఈసిజి, కంటి పరీక్షలతో పాటు మహిళలకు గైనకాలజిస్ట్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోటకూరి శ్రీను, నిర్వహకులు పానుగంటి జాన్సన్, పానుగంటి సాలోమన్, పానుగంటి విజయ్, పానుగంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కంటి వెలుగు అవగాహన సదస్సులో పాల్గొన్న ఎంపీపీ

**డిండి, జనవరి 7 ప్రభాతవార్త**


జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం నల్లగొండలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజా ప్రతినిధులకు



నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం పై అవగాహన సదస్సులో డిండి ఎంపిపి మాధవరం సునీతజనార్ధన్‌రావు పాల్గొన్నారు. ఈమేరకు జిల్లా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి,దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్,వైద్య ఆరోగ్య శాఖ జిల్లా బాద్యులు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డిండి మండలానికి సంబంధించిన కంటి వెలుగు కార్యక్రమంపై సలహాలు సూచనలను జిల్లా మంత్రి జగదీశ్వర్‌రెడ్డితో సమావేశంలో ఎంపీపీ చర్చించారు.

# ఆర్థిక సహాయం అందజేత

**ఆత్మకూర్(ఎం), జనవరి 07 ప్రభాతవార్త :**



మండల కేంద్రానికి చెందిన రాచమల్ల రామక్క అస్వస్తతకు గురై శనివారం మృతిచెందింది. ఆమె కుటుంబ సభ్యులకు బీర్ల ఫౌండేషన్ తరపును రూ.5000 ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ జన్నాయికొడె నగేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్, నాయకులు నోముల వెంకట్‌రెడ్డి, పంజాల నర్సయ్య, మురారిశెట్టి మల్లేశం, ఎద్దు వెంకన్న, కోరె మల్లేశం, ఎలిమినేటి మురళి, రాచమల్ల సత్తయ్య తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం


**గుండాల, జనవరి 07 ప్రభాతవార్త :**



మండలంలోని అనంతారం గ్రామంలో ఇటీవల చనిపోయిన బొట్ల దుర్గాప్రసాద్ కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి సహకారంతో స్థానిక టిఆర్ఎస్ నాయకులు రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిటిసిల ఫోరం అద్యక్షులు బొంగు శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ ఆపదకాలంలో నిరుపేదలను అక్కున చేర్చుకోవడానికి ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి, టిస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆర్థిక సహాయం అందిచడానికి ముందుకు వస్తున్నారని వారి సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అద్యక్షులు తుమ్మ చిన్నపురెడ్డి, నాయకులు బాశెట్టి యాదగిరి, చెరుపల్లి సిద్దులు, వీరస్వామి, నర్సింహ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలపై దృష్టిసారించాలి

కట్టంగూర్, జనవరి 7 ప్రభాతవార్త



మండలపరిధిలోని అన్ని గ్రామపంచాయతీలలోని నర్సరీలలో గింజలను కొనుగోలు చేయడం, నాటించడం వంటి పనులపై ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది దృష్టి సారించాలని ఎంపిడిఓ పోరెండ్ల సునీత సూచించారు. ఈమేరకు శనివారం ఆమె మండలంలోని ఈదులూరులోని నర్సరీని పరిశీలించారు. ఈసందర్భంగా నర్సరీ బ్యాగ్ ఫిల్లింగ్, గింజలు నాటే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈదులూరులోని పల్లె ప్రకృతివనాన్ని పరిశీలించి పెరిగిన గడ్డిని తొలగించాలని సిబ్బందికి ఆదేశాలిచ్చారు. మండలంలోని అన్నిశాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈదులూరు సర్పంచి అయితగోని నారాయణ, ఎపిఓ కడియం రాంమోహన్, కార్యదర్శి ఎం.సైదులు, ఎఫ్ఎ యాదగిరి పాల్గొన్నారు.

## ఓపెన్‌స్కూల్‌కు 13వ తేదీవరకు దరఖాస్తు చేసుకోవాలి

డిండి, జనవరి 7 ప్రభాతవార్త

ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రవేశాలకు ఈనెల 9వతే నుండి ఈనెల 13వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని చెరుకుపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం,ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ అడపాల రాంరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఓపెన్ స్కూల్లో పదవ తరగతిలో చేరే విద్యార్థులు జనవరి పదమూడవ తారీఖు వరకు అప్లై చేసుకోవచ్చుని, ఇది చివరి అవకాశంగా భావించి అడ్మిషన్ పొందాలని సూచించారు. పదవ తరగతిలో చేరేవారు తమ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్,ఫోటోలు,ఆధాకార్డు జీరాక్స్‌లు,కులం సర్టిఫికెట్లు తీసుకుని రావలసిందిగా కోరారు. పూర్తి వివరాలకోసం 9505593590 నెంబర్ సంప్రదించవలసిందిగా తెలిపారు.

## బంకుల్లో కనీస సౌకర్యాలు తప్పనిసరి : డిటి రఘునందన్

డిండి, జనవరి 7 ప్రభాతవార్త



పెట్రోల్ బంక్‌ల్లో వినియోగదారులే ముఖ్య అతిథులని పౌర సరఫరాలశాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.శనివారం ఆయన డిండిలో పెట్రోల్ బంక్‌ను తనిఖీ చేశారు.ఈసందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ ఉచిత తాగునీరు, ఎయిర్ ఫిల్లింగ్ సౌకర్యం ఖచ్చితంగా ఉండాలని ఆదేశించారు. ఒకవేళ లేకపోతే అట్టి సౌకర్యాలు లేని బంకుల్లో కనీస సౌకర్యాలు లేనికారణంగా మరో మొదట హెచ్చరిక జారీచేసి ఆ తర్వాత రూ.25వేల జరిమానా విధించే అవకాశముందన్నారు.పెట్రోల్ బంక్‌ల్లో తాగునీరు,ఎయిర్ ఫిల్లింగ్,మరుగు దొడ్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించడం చమురు కంపెనీల నిర్దేశం ప్రకారం ఖచ్చితం అని స్పష్టం చేశారు. ఆయాపెట్రోల్ బంక్‌ల్లో ఉచిత తాగునీరు,ఎయిర్ ఫిల్లింగ్ సౌకర్యాలు, ఉండవు,లేవు అన్న ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని చెప్పారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలిః డబ్బికార్ మల్లేష్

హాలియా, ప్రభాతవార్త. జనవరి 7ః



రానున్న కాలంలో స్థానిక ప్రజా సమస్యలపై ఉద్యమాలకు సిద్దం కావాలని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విదానాలను ఎండగట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారు మల్లేష్ అన్నారు. శనివారం హాలియాలో సుందరయ్య భవన్‌లో నిర్వహించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ సీపీఎం జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ మోదీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ప్రజలపై పెనుభారాలు మోపుతూ సంపన్న వర్గాలకు కొమ్ముకాస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టుపెడుతున్నారని , మోదీ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు కాలంలో సంపన్నుల అస్తులు రెట్టింపు చేస్తూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని అరోపించారు. ఏప్రిల్ 5న జరిగే ప్రజా సంఘాల ఛలో డిల్లీ కార్యక్రమానికి సీపీఎం సంపూర్ణ మద్దతునిస్తుందనానరు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కూన్‌రెడ్డి నాగిరెడ్డి, చిన్నపాక లక్ష్మినారాయణ, జిల్లా కమిటీ సభ్యులు అవుతా సైదులు, కొండేటి శ్రీను, కత్తి లింగారెడ్డి, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, ధైద శ్రీను, కుర్ర శంకర్‌నాయక్, కందుకూరి కోటేష్, నాయకులు ధైద జానకమ్మ, ధనమ్మ, కొప్పు వెంకన్న, గోగుల ఇద్దయ్య, నల్లబోతు సోమయ్య, వేములకొండ పుల్లయ్య, రవినాయక్, పొదిల వెంకన్న, దూరపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## కార్పోరేట్‌కు ధీటుగా గురుకులాల్లో భోదనః ఎమ్మెల్సీ

హాలియా, ప్రభాతవార్త. జనవరి 7ః

కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా గురుకుల పాఠశాలలో విద్యభోదన



జరుగుతుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శనివారం అనుముల మండలం అనుముల ఎసీస గురుకుల పాఠశాల ఎస్ఎల్‌బీసీలోని విద్యార్థులకు నూతన బ్యాగులు, ట్రంక్ బాక్సులు, బెడ్‌షీట్స్‌లను స్థానిక ప్రజా ప్రజాప్రతినిధులతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను, అహారాన్ని అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఅర్‌కు దక్కుతుందన్నారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలను బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, రాష్ట్రంలోని ఒక్కో నియోజకవర్గానకి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. అనంతరం విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, అనుముల, తిరుమలగిరి, పెద్దవూర మండలాల ఎంపీపీలు సుమతిపురుషోత్తం, భగవాన్‌నాయక్, చెన్ను అనురాధసురేందర్‌రెడ్డి, బాణావత్ శ్రీనివాస్‌నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్, ఉపాధ్యాయులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెగా వైద్యశిబిరం

హాలియా, ప్రభాతవార్త. జనవరి 7ః

నోముల నర్సింహాయ్య జయంతిని పురస్కరించుకొని ఎన్ఎల్‌పౌండేషన్ అధ్వర్యంలో అదివారం హాలియాలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి శనివారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. వైద్య శిబిరంలో ఎముకలు, కీళ్లు, మెదడు, నరాల, కిడ్నిస్టోన్స్, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, మోకాళ్లు, చెవి, ముక్కు, గొంతు, మూత్రపిండాలు, గుండెకు, చర్మానికి, ఊపిరితిత్తులు, దంతాలకు సంబంధించిన అన్ని రకాల సమస్యలకు ప్రముఖ డాక్టర్లు శిబిరంలో పాల్గొని పరిశీలించనున్నట్లు తెలిపారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు ప్రత్యేక అవకాశం

హాలియా, ప్రభాతవార్త. జనవరి 7ః

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అధ్వర్యంఓ నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ పదవ తరగతి , ఇంటర్ ప్రవేశానికి ఈనెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ప్రత్యేక అవకాశం ఉందని జెడ్‌ఫీహెచ్ఎస్ హాలియా ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతిలో ప్రవేశానికి టీసీ, కులం, అదార్, 3 ఫొటోలు, ఇంటర్‌కు అదనంగా పదవ తరగతి మెమోను సమర్పించాలన్నారు. మిగితా వివరాలకు 9010750686 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరిండంలో కేసీఅర్ విఫలంః కంకణాల శ్రీధర్‌రెడ్డి, దిలీప్‌కుమార్

హాలియా, ప్రభాతవార్త. జనవరి 7ః



తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో సీఎం కేసీఅర్ విఫలమయ్యారని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాలక్ మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్, బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం హాలియా లక్ష్మినర్సింహా గార్డెన్స్‌లో నాగార్జునసాగర్ నియోజకవర్గ బూత్ కమిటీలు, శక్తికేంద్ర ఇన్‌చార్జ్‌లతో జెపీ నడ్డాగారి వర్చువల్ మీటింగ్ నిర్వహించి వారి సందేశాన్ని కార్యకర్తలకు వినిపించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి అవశ్యకత గురించి కార్యకర్తలకు వివరించారు. ఈసందర్భంగా కార్యకర్తలంతా ఉత్సాహంగా పాల్గొని బీజేపీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యమ్రానికి నియోజకవర్గ కన్వీనర్ చలమల వెంకట్‌రెడ్డి అధ్యక్షత వహించగా ఇన్‌చార్జ్ డాక్టర్ రవినాయక్, చెన్ను వెంకట్‌నారాయణరెడ్డి, దినేష్‌కుమార్, ధనుంజయ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## డి.నాగారంలో 'దివీస్' ఉచిత పశువైద్య శిబిరం

చౌటుప్పల్, జనవరి 7 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండల వ్యాప్తంగా దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజలు, మూగ జీవాల సంక్షేమానికి అధిక నిధులు వెచ్చించి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని సర్పంచు కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దేవలమ్మ నాగారంలో దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం శనివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని ఎంపిటిసి సురుగు రాజమ్మతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్య అధికారులు డా॥శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పశువులకు ఉచిత వైద్యం చేసి దివీస్ యాజమాన్యం సమకూర్చిన ఉచిత మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివీస్ యాజమాన్యం గ్రామాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలలు, మూగ జీవాల సంక్షేమానికి అందిస్తున్న తోడ్పాటు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, జి.వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులున్నారు.

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

చౌటుప్పల్, జనవరి 7 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేస్తూ నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ఉపాద్యాయులపై ఉందని చౌటుప్పల్ ఆర్డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి అన్నారు. పిఆర్‌టియు టిఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 క్యాలెండర్‌ను ఆర్డిఓ కార్యాలయ ఆవరణలో సంఘం నాయకులతో కలిసి ఆర్డిఓ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ మోటె సత్తయ్య, రాష్ట్ర బాధ్యులు ఉపేందర్‌జీ, కెఆర్.మాధవరెడ్డి, సురేందర్‌రెడ్డి, గీతాంజలి, రేగట్టే రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, కృష్ణ, లుర్దురెడ్డి, కమలాకర్‌రెడ్డి, రేఖ, నర్సయ్య, ప్రసాద్ తదితరులున్నారు.

# ఆర్టీసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసి ఉద్యోగుల మౌనయాత్ర

**చౌటుప్పల్, జనవరి 7 ప్రభాతవార్త**

ఆర్టిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మునుగోడు ఆర్టీసి ఉద్యోగుల సమాఖ్య ఆద్వర్యంలో ఇందిరా పార్కు పార్కు వరకు చేపట్టిన మౌన పాదయాత్ర శనివారం చౌటుప్పల్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా వలిగొండ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం అందజేశారు. పాదయాత్రకు ఏఐటియుసి జిల్లా కమిటీ ఆద్వర్యంలో ప్రతినిధులు మద్దతు పలికారు. ఎండి.యూసుఫ్ జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య చైర్మన్ కె.రాజిరెడ్డి, మారగోని అంజయ్య, కత్తుల యాదయ్య, సుర్కంటి మోహన్‌రెడ్డి, కొవ్వూరు యాదయ్య, దశరథ, కంది రవీందర్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, ముత్యాలు, ఎంప్లాసియ్ యూనియన్ అధ్యక్షులు ఎస్.బాబు, వికె.స్వామి, మంగ, అరుణ, లింగమూర్తిద, అప్పారావు, రమేష్, సుధాకర్, మల్లేశం, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి



ఎండి.ఇమ్రాన్, బచ్చనగోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, పిల్లి శంకర్, గనబోయిన వెంకటేశం, ఎండి.పాషా, నందీశ్వర్, దాస్, కొంతం శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

# రోడింగ్ స్కూల్ ఏర్పాటు చేయడం అభినందనీయం : సిఐ మల్లికార్జున్‌రెడ్డి

**చౌటుప్పల్, జనవరి 7 ప్రభాతవార్త**

చౌటుప్పల్‌లో రోడింగ్ స్కూల్ పెట్టాలన్న ఆలోచన రావడం అభినందనీయమని, పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న యువతీ, యువకులు రోడింగ్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ వై.మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన హేమస్వి రోడింగ్ స్కూల్‌ను ఆయన శనివారం ఎస్ఐ నవీన్‌కుమార్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బోయ రాకేష్, బోయ రాజు, కట్టెల లింగస్వామి, బోయ గణేష్, రంగనాథ్, నాగరాజు,



వెంకటేశ్వర్లు, కలీల్‌పాషా, విష్ణువర్ధన్, రాజశేఖర్, సందీప్‌రెడ్డి, అజయ్, అశోక్, బాలక్రిష్ణ, సురేష్, పాండు తదితరులున్నారు.

# గేట్ వాల్వ్ లీకులు... సాకులతో సరి



**చిట్యాల రూరల్, జనవరి 07 ప్రభాతవార్త**

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలను అధికారులు స్వీయ నిర్లక్ష్యంతో నీరుగారుస్తున్నారు. పలు పంచాయితీల్లో మిషన్ భగీరథ గేట్ వాల్వ్‌లు లీకవుతూ ప్రతి రోజు శుద్ధి నీరు వృధాగా పోతుంది.నెలలుగా వృథా... పట్టించుకోరేం...మండలంలోని వెలిమినేడు నుండి పిట్టంపల్లికి వెళ్లే రహదారి వెంట పలుచోట్ల ఏర్పాటు చేసిన గేట్ వాల్వ్‌లకు లీకులు ఏర్పడి ధార రూపంలో ప్రతి రోజూ వందల లీటర్ల శుద్దిజలం నేలపాలవుతున్నాయి. అధికారులు ఉన్నట్లా... లేనట్లా నిత్యం వందల లీటర్ల శుద్ధి నీరు వృథాగా పోతుండడంతో భగీరథ శాఖ అధికారులు ఉన్నట్టా? లేనట్టా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నెలల తరబడి పైపుల నుండి లీకైపోతున్నా మరమ్మత్తులు చేయడంలో మాత్రం పట్టింపు కరువైంది. పంచాయితీ అధికారులకు ప్రజలు మొరపెట్టుకుంటున్నా అది తమ పరిధిలోకి రాదని, వాటి పనులు తమకు రావని పేర్కొంటుండడం విశేషం. ఈ విషయాన్ని ప్రభాతవార్త ప్రతినిధి చరవాణిలో ఏఈ రమేష్ దృష్టికి తీసుకెళ్లగా క్షేత్రస్థాయిలో పరిశీలించి వాల్ వ్ల వద్దకు లీకేజిలకు మరమ్మత్తులు చేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రాజీమార్గం రాజ్యమార్గం : జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ కాట్రగడ్డ దశరథ రామయ్య

**చౌటుప్పల్, జనవరి 7 ప్రభాతవార్త**



రాజీమార్గం-రాజ్యమార్గమని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ కాట్రగడ్డ దశరథ రామయ్య అన్నారు. శనివారం ఆయన చౌటుప్పల్ కోర్టుకు వచ్చిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాల్సా నియమావలి ప్రకారం ప్రజలకు అవగాహన కల్పించేందుకు న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మల్లికార్జున్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలమోని శ్రీనివాస్, కార్యదర్శి బాల్యం వెంకటాచలపతి, ఊడుగు శ్రీనివాస్, జి.రవీందర్, జె.రమేష్, ఎ.స్వాతి, శ్రీశైలం, జంగయ్య, శంకర్, కోర్టు సూపరిండెంట్ అశోక్, ఎండి.ఖయ్యూం తదితరులున్నారు.

# ఎల్లమ్మ పండుగ చేయడం లేదని మనస్థాపం చెందిన గృహిని ఆత్మహత్య

**చౌటుప్పల్, జనవరి 7 ప్రభాతవార్త**



ఎల్లమ్మ పండుగ చేయడంలో భార్య, భర్తల మధ్య మనస్పర్ధలు రావడం, జాప్యం జరిగిందని మనస్థాపానికి గురైన గృహిణి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం రాత్రి చౌటుప్పల్‌లో చోటు చేసుకుంది. పోలీసులు, మృతురాలి తండ్రి సబావత్ పూల్యా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపురం మండలం మర్రిబావితండాకు చెందిన సబావత్ పుల్యా కుమార్తె మాధవి(28)ని డాకు తండాకు చెందిన లింగా నాయక్‌కు ఇచ్చి గత 10 ఏళ్ల క్రితం పెద్దల సమక్షంలో వివాహం చేశారు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె కలరు. గత కొంత కాలంగా ఇంట్లో ఎల్లమ్మ పండుగ చేయాలని అనుకుంటున్నారు. ఈ విషయంపై మృతురాలి భర్త లింగా నాయక్ కొద్ది రోజులు ఆగుదామని చెప్పడంతో గొడవ జరిగింది. దీంతో రాత్రి తీవ్ర మనస్థాపానికి గురైన మాధవి ఇట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు మృతురాలి తండ్రి పూల్యా ఫిర్యాదు మేరకు ఎస్ఐ అనిల్ కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు.

# ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్



**మర్రిగూడ, జనవరి 07 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో చెన్నకేశవ యూత్ ఆధ్వర్యంలో వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి తండ్రి వేమిరెడ్డి లక్ష్మారెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 21 నుండి నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శనివారంతో ముగిశాయి. మొదటి బహుమతిని మర్రిగూడ తూర్పు తండా జట్టు గెల్చుకుంది. రెండవ బహుమతిని నిర్వాహక జట్టు గెల్చుకుంది. మొదటి బహుమతి కింద రూ. 20600, ద్వితీయ బహుమతి రూ. 15 వేలు, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రూ. 5116 నగదు బహుమతితో పాటు షీల్డ్‌ను వంశీ గెల్చుకున్నారు. వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ, పిట్టల శ్రీనివాస్, కొల్కులపల్లి యాదయ్య, దేవరకొండ సత్తయ్య, పగడాల యాదయ్య, పంతంగి సుధాకర్, మహేశ్వరం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో గడ్డి వాము దగ్దం

**నడిగూడెం, జనవరి 07 ప్రభాతవార్త**



మండలంలోని బృందావనపురం గ్రామంలో కాసాని వెంకన్నకు చెందిన గడ్డివాము ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో శనివారం దగ్దమైంది. 200 మోపులు గడ్డి ఈ ప్రమాదంలో బుగ్గిపాలవగా సుమారు రూ. 50 వేల ఆస్తి నష్టం సంభవించినట్లు భాదితుడు పేర్కొన్నారు. సమాచారాన్ని అగ్నిమాపక సిబ్బందికి తెలియపర్చడంతో హుటాహుటిన గ్రామానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. చుట్టుపక్కల పూరి గుడిసెలు లేకపోవడంతో ఎలాంటి ప్రమాదాలు సంభవించలేదు.

# విద్యుత్ స్తంభాలతో పొంచి ఉన్న ప్రమాదం

**చిట్యాల రూరల్, జనవరి 07 ప్రభాతవార్త**



విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ స్తంబాలు పూర్తిగా ఒరిగిపోయి ప్రమాదకరంగా మారాయి. మండలంలోని గుండ్రాంపల్లి శివారులోని ఏపూరు రోడ్డులో నాగులకుంట వద్ద, చిన్నకాపర్తిలోని స మ్మశాన వాటిక ఎదురుగా, సుంకెనపల్లి శివారులోని పద్మశ్రీ వెంచర్ సమీపంలో, వెలిమినేడు పరిధిలోని హిండీస్ ల్యాబ్ ఎదురుగా విద్యుత్ స్తంభాలు ఒక వైపునకు ఒరిగిపోయాయి. బలమైన ఈదురుగాలులు వీచినప్పుడు స్తంభాలు కూలిపోయే ప్రమాదం ఉందని స్థానిక రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఒరిగిపోయిన స్తంభాలను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ఎంఆర్‌పిఎస్‌టిఎస్ సభకు తరలివెళ్లిన నాయకులు

**మిర్యాలగూడ రూరల్, జనవరి 7 ప్రభాతవార్త**



నల్లగొండ జిల్లాలో నిర వ్హించే ఎంఆర్‌పిఎస్‌టిఎస్ జిల్లా సదసు ్సకు మిర్యాలగూడ నియోజకవర ్గ నుండి భారీ సంఖ్యలో కార్యకర ్తలు నాయకులు ది క్రవాహనాలపై తరలివెళి ్లనటు ్ల ఎంఆర్‌పిఎస్‌టిఎస్ మిర్యాలగూడ నియోజకవర ్గ అధ్యక్షులు రామాంజి సైదులు తెలిపారు. అయన వెంట నూకపంగ కాశయ్య, ఇంద్రపలి ్ల శ్రీనివాస్, పరంగి రంజిత్, కొండేటి చంద్రయ్య, మహేష్, మధు, వెంకటేశ ్వర్లు, శ్రీనులున్నారు.

# పోలీస్‌నంటూ మోసాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

## -మిర్యాలగూడ టూటౌన్ సిఐ సురేష్

మిర్యాలగూడ క్రైం, జనవరి 7 ప్రభాతవార్త

పోలీస్‌నంటూ పలువురిని బెదిరించడంతో పాటు బుల్లెట్ ద్విచక్రవాహనాన్ని ఎత్తుకెళ్లిన నకిలీ పోలీస్‌ను శనివారం అరెస్ట్ చేసినట్లు మిర్యాలగూడ టౌటూన్ సిఐ నిగిడాల సురేష్ తెలిపారు. అయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని సీతారాంపురం కాలనీకి చెందిన దాసరి రాజు 2022 జనవరిలో పామూరు వద్ద తాను క్రైమ్ పోలీస్‌నని బెదిరించి బుల్లెట్ వాహనం తీసుకోవడంతో పాటు రెండేళ్ల క్రితం వాడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గెదేలను అపహరించిన కేసులో నిందితుడని, అంతే కాకుండా చందాల తిరుపతి అనే వ్యక్తిని పోలీస్ పేరుతో నమ్మించి బాకీ సొమ్ము వసూలు చేస్తానని ఐదువేల నగదు తీసుకొని మోసగించడంతో కేసు నమోదైనట్లు తెలిపారు. అప్పటి నుండి పరారీలో ఉన్న నిందితుడు శనివారం వాహనాల తనిఖీల్లో పట్టుబడగా కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు పేర్కొన్నారు. నిందితుని వద్ద సెల్‌ఫోన్, అలివ్‌గ్రీన్ ఫుల్‌షర్ట్, నకిలీ పోలీస్ ఐడి కార్డ్, జంగిల్ ప్యాచ్ యూనిఫామ్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.



కేసు చేదించిన వారిలో సిఐ సురేష్, ఎస్ఐ కృష్ణయ్య, హెడ్‌కానిస్టేబుల్ పి.వెంకటేశ్వర్లు, షేక్ గఫార్, పిసిలు రామకృష్ణ, నాగేశ్వర్‌రావులను మిర్యాలగూడ డిఎస్‌పి వై.వెంకటేశ్వర్‌రావు అభినందించారు.

# కెసిఅర్ రాక్షస పాలనను నిర్వీర్యం చేయాలి

## -మిర్యాలగూడ అసెంబ్లీ పాలక్, సినీనటి కవిత

మిర్యాలగూడ అర్బన్, జనవరి 7 ప్రభాతవార్త

రాష్ట్రంలో సిఎం కెసిఅర్ సాగిస్తున్న రాక్షస పాలనను నిర్వీర్యం చేయాలని బిజెపి పార్టీ మిర్యాలగూడ అసెంబ్లీ పాలక్, సినీనటి దశరథరాజు కవిత అన్నారు. పట్టణంలో నాలుగు రోజుల పాటు జరిగిన బూత్ కమిటీల సమీక్షా సమావేశం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మిగులు నిధులతో ఏర్పడిన రాష్ట్రాన్ని కెసిఅర్ తన కుటుంబం కోసం లక్షల కోట్ల అప్పులపాలు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ స్వప్నికులైన జయశంకర్, కొండా లక్ష్మణ్‌బాపూజీ సహా వందలాది మంది అమరుల త్యాగాలతో అవిర్భావించిన తెలంగాణలో ఉద్యమకారుల ఊసే లేకుండా చేశారన్నారు. తెలంగాణ ప్రజల సొమ్ము పది లక్షల కోట్లు దోచుకున్నారని, అలా దోచుకున్న సొమ్ముతో తెలంగాణ పేరు తొలగించి బిఅర్ఎస్ పేరుతో ఇతర రాష్ట్రాల్లో పాగా వేసేందుకు సొమ్ము పంచి పెడుతున్నారన్నారు. రుణమాఫీ, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి తదితర హామీల అమలులో విఫలమయ్యారన్నారు. బిఅర్ఎస్‌ను రాష్ట్రం



నుండి పారదోలేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, క్షేత్రస్థాయి ప్రజా సమస్యలు గుర్తించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రభారీ లచ్చిరెడ్డి, కన్వీనర్ భాణావత్ రతన్‌సింగ్‌నాయక్, నాయకులు చంద్రమౌళి, బంటు సైదులు, సాధినేని శ్రీనివాస్‌రావు, పురుషోత్తంరెడ్డి, రమేష్, సీతారాంరెడ్డి, సరిత, చిలుకూరి శ్యామ్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే సమగ్రాభివృద్ది: ఎమ్మెల్సీ

త్రిపురారం, జనవరి 7 ప్రభాతవార్త

నిధులు, నియామకాలు, నీళ్లు తదితర ప్రధాన డిమాండ్‌తో కోట్లాడి సాధించుకున్న తెలంగాణను ప్రత్యేకమైన కార్యాచరణతో అభివృద్ధి చేసేందుకు సమిష్టి కృషితో అందరూ పనిచేయాలని ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి అనుముల పాండమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ సమావేశాలు మొక్కుబడిగా కాకుండా స్థానిక ప్రజాప్రతినిధుల అయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అర్ధవంతమైన చర్చ జరిపి వాటి పరిష్కారానికి అందుబాట్లో ఉన్న నిధులను ప్రాధాన్యత క్రమంలో అధికారులు, ప్రజప్రతినిధులు సమన్వయంగా వినియోగించుకోవాలన్నారు. మండలంలోని నెలకొన్న వివిధ సమస్యలపై ఎంపిపి పాండమ్మ, జడ్‌పిటిసి ధానావతు భారతితో పాటు పలువురు సమావేశంలో ప్రస్తావించగా ముఖ్యమంత్రి కెసిఅర్ ఉమ్మడి నల్లగొండ జిల్లా సమగ్రాభివృద్ధికి గ్రామానికి 20 లక్షల ప్రత్యేక అభివృద్ధి నిధులను కేటాయించదన్నారు. ట్రైకార్ ఛైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో జవాబుదారితనంలో పనిచేయాలన్నారు. కస్తూరాభగాంధీ బాలికల విద్యాలయ శాశ్వత భవన నిర్మాణం కొరకు అవసరమైన స్థలమిచ్చిన వ్యవసాయానికి డిప్లొమా కళాశాల, రూ.2కోట్లు అందిస్తున్న స్థానిక రెడ్డస్ ల్యాబ్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. పెద్దదేవులపల్లిలో నెలకొన్న త్రాగునీటి ఎద్దడిపై స్థానిక ఎంపిటిసి అంబటి




రాము సమావేశంలో ప్రస్తావించగా సంబంధిత అధికారులు ప్రవీణ్, మోహన్‌గాంధీలు స్పష్టమైన సమాధానం ఇవ్వకపోవడంతో సభ్యులంతరూ అయనను సంఘీభావం ప్రకటించడంతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ట్రైకార్ ఛైర్మన్ రాంచందర్‌నాయక్, వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్యలను అధికారులు, పలువురు ఎంపిటిసిలు, సర్పంచులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అలివేలుమంగమ్మ, ఎంపిఓ బిక్షంరాజు, నాయబ్ తహశీల్దార్ సైదులు, వైద్యాధికారులు డాక్టర్ శంకర్‌నాయక్, మండల పశువైద్యాధికారిణి శశికళ, ఎఇలు వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, శిరీష్‌కుమార్, ఎంఇఓ బాలాజానాయక్, ఎపిఓ సూరానాయక్, ఎపిఎం అశోక్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఫరీద్ పాల్గొన్నారు.

# డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండఅర్బన్,7జనవరి, ప్రభాతవార్త:

పట్టణంలోని ఇందిరారోడ్ మాస్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మెడిక్యూర్ డయాగ్నస్టిక్ సెంటర్‌ను శనివారం స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడబుతూ ఆరోగ్య విషయం ప్రతి ఒక్కరూ జాగ్రత్తవహించాలని ఈ డయాగ్నస్టిక్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మమన్ మందడి సైదిరెడ్డి, టిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యుశ్రీనివాస్, కౌన్సిలర్ వట్టిపల్లి శ్రీనివాస్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు హనుమంత్‌రావు, షూజిత అల్లాహ్ ఇల్యాస్ అహ్మద్ రెహాన్, ల్యాబ్ టెక్నీషియన్ ఎండి మజాహిద్దిన్, సుఫియాన్ తదితరులు పాల్గొన్నారు.

# భవ్యశ్రీకి రాష్ట్రస్థాయి బహుమతి


మిర్యాలగూడ క్రైం, జనవరి 7 ప్రభాతవార్త



బాల రచయితలకు నిర్వహించిన బాలలసైన్స్ ఫిక్షన్ కథల పోటీలో మిర్యాలగూడ పట్టణంలోని బాలికోన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని అర్.భవ్యశ్రీ రాసిన తీరిన బాధ కథకి రాష్ట్రస్థాయిలో ప్రత్యేక బహుమతి లభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి తెలిపారు. మిర్యాలగూడలో త్వరలో నిర్వహించనున్న సన్మానసభలో భవ్యశ్రీకి నగదు పారితోషికం అందజేయనున్నట్లు నిరావ్హకులు విఅర్ శర్మ, పద్మావతిలు తెలిపారు. ఎంపికైన మేలిమి కథలతో త్వరలో బాలల కథల సంకలనం ప్రచురించబోతున్నట్లు తెలిపారు. విద్యార్థిని రచయిత్రి ఉపవ్వల పద్మ, ఉపాధ్యాయులు రజిత, హబీబా, గీత, సుకన్య, రాజు, అలీ, సువర్ణ, గురులక్ష్మి, నిర్మల, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం, జనవరి 7 ప్రభాతవార్త



సాగర్ నియోజకవర్గ ప్రజలకు నోముల ఎన్ఎల్ ఫౌండేషన్ అధ్వర్యంలో ఈనెల 8న హాలియాలో జరిగే మెగా హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ట్రైకార్ ఛైర్మన్ రాంచందర్‌నాయక్ అన్నారు. శనివారం స్థానిక మెగాహెల్త్ క్యాంపు కరపత్రాన్ని ఎఎంసి ఛైర్మన్ మర్ల చంద్రారెడ్డి, బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరేందర్‌తో కలిసి అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దివంగత మాజీ ఎమ్మెల్యే నోముల నరిసింహ్మయ్య 67వ జయంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్ అధ్వర్యంలో ఈ మెగా హెల్త్ క్యాంప్ అన్ని రకాల జబ్బులకు ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మడువు వెంకటేశ్వర్లు, సర్పంచులు చిమట మట్టయ్య, జొన్నలగడ్డ రమేష్‌రెడ్డి, అడవయ్య, హన్మంత్‌నాయక్, సుశీల్‌నాయక్, వెంకట్‌రెడ్డి ఎంపిటిసి రాము, నాయకులు శ్రీనివాస్, రవినాయక్, చందునాయక్, జయంరా, మంగాత్త, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# విధిగా పోషకాహారం తీసుకోవాలి

నల్లగొండఅర్బన్,7జనవరి, ప్రభాతవార్త:

గర్భిణిలు ,బాలింతలు విధిగా పోషకాహారం తీసుకోవాలిన నల్లగొండ మున్సిపల్ ఛైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని 17వ వార్డు అఆర్జాలబావిలోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. వారి వెంట వార్డు కౌన్సిలర్ వట్టిపల్లి శ్రీనివాస్, మేకలయాదన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నల్లగొండఅర్బన్,7జనవరి, ప్రభాతవార్త:

పట్టణంలోని పాతబస్తీ మాదవ నగర్‌కు చెందిన భీమనపల్లి శివ ఇటీవల ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను భువనగరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శనివారం పరామర్శించి, మృతుని భార్య50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జెడ్‌పిటిసి వంగూరి లక్ష్మయ్య, గుమ్మల మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు వేణుగోపాల్‌రెడ్డి, ఇంతియాజ్, సమద్, ఎండి ఖలీల్ ఉన్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఏఐటీయూసీ పోరాటం-ముస్కే

రామగిరి, జనవరి07, ప్రభాతవార్త

సింగరేణి సంస్థలోని కార్మికుల్లో నెలకొంటున్న వివిధ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయడమే ఏఐటీయూసీ ముందుకెళ్తుందని కేంద్ర కార్యదర్శి ముస్కే సమ్మయ్య శనివారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఏఎల్పి గనిపై ఫిట్ సెక్రటరీ రవికుమార్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈమీటింగ్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర కార్యదర్శి ముస్కే సమ్మయ్య మాట్లాడారు. కార్మికుల సమస్యలను పరిష్కా రించడమే లక్ష్యంగా ఏఐటీయూసీ నిరంత రంగా పని చేస్తూ ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. అదే విధంగా కార్మికులకు మెరుగైన



వేజ్‌బోర్డు అమలు కూడా ముఖ్య పాత్రను పోషింస్తోంద న్నారు. కేంద్ర, రాష్ట్రలా ప్రభుత్వాలు రెండూ సింగరేణిని ప్రైయివేటీకరించాలని సింగరేణి దోపిడికి పాల్పోడుతున్నారని ఆరోపించారు. సింగరేణి సంస్థను ప్రైయివేట్ పరం కాకుండా కాపాడటంతో పాటు, కార్మికుల సమస్యలను పరిష్కా రించడమే లక్ష్యంగా నిరంతరంగా పోరాటం చేయడంకు ఏఐటీయూసీ వెను కడుగు వేసేది లేదన్నారు. ఈకార్య క్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవిరావు, జూపాక రాం చందర్, బ్రాంచ్ ఉపాధ్యాక్షులు సమ్మ య్య, సెక్రటరీ గంగాధర్, ఓసిపి2 ఫిట్ సెక్రటరీ ఎంఆర్సీ రెడ్డి (మందల రాంచంద్రారెడ్డి) కిరణ్, నర్సింగరావు, మెరుగు రాజయ్య, రమణయ్య, మొండయ్య, మోహన్‌రావు, తది తరులు కార్మికులు అధిక సంఖ్యలోఉన్నారు.

## ఆర్జీ 1లో మంచినీటి సమస్యను పరిష్కరించండి

### - జిఎంకు వినతి అందించిన టిబిజికెఎస్ నేతలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గత కొన్ని రోజులుగా సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని కార్మిక క్వార్టర్లకు రంగు మారిన నీరు సరఫరా అవుతున్న క్రమంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని జిఎం కల్వల నారా యణకు శనివారం టిబి జికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు గంగ్ర దామోదర్ రావు వినతి పత్రం అందజేసి కోరారు. శుద్ధమైన నీటిని సరఫరా చేసేంత వరకు కార్మిక క్వార్టర్లకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మంచినీటిని సరఫరా చేసి సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా జిఎంకు వారు విజ్ఞప్తి చేశారు. వినతి అందించిన వారిలో జిఎం కమిటీ సభ్యులు పుట్ట రమేష్, వడ్డెపల్లి శంకర్, జనగామ శ్రీనివాస్ గౌడ్, మండ రమేష్, దూట శేషగిరి తదితరులున్నారు.

## మల్లిఖార్జున్ ఉపాధ్యాయునిపై దాడి చేసిన వారిని ఆరెస్ట్ చేయాలి

### -ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాజు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

నిజామాబాద్ జిల్లా కోటగిరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు మల్లిఖార్జున్‌పై దాడి చేసిన విధులను ఆటంకం కల్గించిన, పాఠశాలలో చొరబడిన వారిని వెంటనే ఆరెస్ట్ చేసి శిక్షించాలని ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి నీలేటి ఎల్లయ్యలు డిమాండ్ చేశారు. శనివారం వారు మాట్లాడుతూ స్వేచ్ఛగా పాటలు చెప్పగలిగే వాతావరణం లేకుండా పోతున్నదని, తెలుగు ఉపాధ్యాయులు మల్లిఖార్జున్ విద్యార్థులకు దేవుడు లేడు అని పాఠం చెబుతున్నాడని, అబుతా కల్పనలు సృష్టించుకుని ఉపాధ్యాయుడిని ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకెళ్ళి బొట్టు పెట్టి క్షమాపణలు చెప్పించడం ద్వారా తీవ్రంగా అవమానించారు. ఇటువంటి అనాగరికత చర్యను పోలీసులు అడ్డుకోకపోగా అరాచక శక్తులకు ఒత్తాసు పలకడం విచారకరమని, రాజ్యాంగంలో 51ఏ ఆర్టికల్ ద్వారా సంక్రమించిన సైన్ టిపిక్ టెంపర్ గురించి పాఠ్యాంశంలో బోధించాలంటేనే ఉపాధ్యాయులు భయపడే పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. విద్యావ్యవస్థలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని కోరారు.

## ధర్మపురి అర్వింద్ అన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ధర్మపురి అర్వింద్ అన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోకి సాతారాంకు చెందిన కుర్మా శిరీషకు రూ.20వేలు, మండల కేంద్రానికి చెందిన పడాల గంగారాజంకు రూ.20వేలు, మండలంలోని ఓబులాపూర్‌కు చెందిన సిరా రాజరాంకు రూ.20వేల నిధుల చెక్కులు శనివారం నిజామాబాద్‌లోని ఎంపి కార్యాలయంలో ఎంపి అర్వింద్ సహాయ కార్యదర్శి నారాయణ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్, నాయకులు కుర్మా రాజరెడ్డి, కుర్మా లక్ష్మి, కావ్య, సాతారాం ఎంపిటిసి గున్నాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గుయ్య శ్రీశైల మల్లేస్‌లు పాల్గొన్నారు.

## భగవతి పాఠశాల సాహిత్య అకాడమి విజయోత్సవ సభ

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :



స్థానిక భగవతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గుల్జాల్ ఆకుపచ్చని కవితలు అనువాద రచనకుగాను కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహిత వారాల ఆనంద్ అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంయుక్త పాలనాధికారి శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో కూడా వారాల ఆనంద్ కవితల ద్వారా ప్రేరణతో సృజన శక్తి రావాలని, విద్యార్థులు సైతం కవితలు రాయడం మొదలు పెట్టాలని తెలియజేశారు. ప్రతి మనిషి బలహీనతను అధిగమించి తనలోని బలాన్ని గుర్తించి ముందుకు సాగాలని, విద్యార్థులు కూడా రచనలు చేయవచ్చని తెలిపారు. అధ్యయనంతో సృజనాత్మకత పెరుగుతుందని, జీవితం ఉన్నతంగా ఉండాలన్నారు. అనంతరం పాఠశాల చైర్మన్ రమణారావు మాట్లాడుతూ... ఈ అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థులు తమలోని రచనాశక్తి వెలికి తీయాలని సూచించారు. భగవతి ఆర్వీన్ ట్రీ విద్యా సంస్థల తరుపున వారాల ఆనంద్, సంయుక్త పాలనాధికారి శ్యామ్‌ప్రసాద్‌లాల్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠ్య పుస్తక రచయిత గాజుల రవీందర్, ప్రముఖ రచయిత గంగ్ర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు అలవాటుపడి యువత భవిష్యత్తు పాడు చేసుకోవద్దు

### -మెట్‌పల్లి డిఎస్పి రవీంథర్‌రెడ్డి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత భవిష్యత్తు పాడు చేసుకోవద్దని మెట్‌పల్లి డిఎస్పి రవీంథర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణం లో విచ్చలవిడిగా గంజాయి సరఫరా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ 2వ వార్డు కౌన్సిలర్ యామ రాజయ్య డిఎస్పి రవీంథర్‌రెడ్డికి శనివారం ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ మేరకు యామ రాజయ్య మాట్లాడుతూ విచ్చలవిడిగా గంజాయి లభించడంతో యువకులు గంజాయి తీసుకుంటూ మత్తులో ఉంటూ చదువును ఆశ్రద్ధ చేస్తూ దొంగతనాలకు, గొడవలకు అలవాటు పడుతూ అనారోగ్యానికి గురవుతూ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారాని తెలిపారు. ఇంట్లో వాళ్ల డబ్బులు ఇవ్వమని ఇబ్బంది పెట్టడమే కాకుండా ఇంట్లో నుండి డబ్బులు దొంగతనం చేస్తూ గంజాయి విక్రయానికి వినియోగిస్తున్నారాని దీనివల్ల కొన్ని కుటుంబాలు రోడ్డుపాలయ్యాయని ఇట్టి విషయమై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతూ మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీస్ స్టేషన్-2ను ప్రారంభించాలని కోరగా... స్పందించిన డిఎస్పి మాట్లాడుతూ గంజాయి అమ్మినా, కొనుగోలు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులు గస్తి ముమ్మరం చేసి అనుమానితులకు కౌన్సిలింగ్ చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఈనెల 9న సిపిఐ నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం

మంథని రూరల్ - ప్రభాతవార్త

సిపిఐ మంథని నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం ఈనెల 9న మంథని పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా నాయకుడు పుప్పాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేని శంకర్, జిల్లా కార్యదర్శి సదానందం, గౌతమ్‌గోవర్ధన్ తదితరులు పాల్గొంటారని ఈ సమావేశాన్ని కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## యూనివర్సిటి సెక్యూరిటి అఫీసర్‌కు సన్మానం

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :



యూనివర్సిటి సెక్యూరిటి అఫీసర్ దాడి సాగర్ (మాజీ ఆర్మీ)ని శాతవాహన యూనివర్సిటి ఉపకులపతి ఆచార్య మల్లేష్ సంకసాల సన్మానించారు. ఈ సందర్భంగా యూనివర్సిటి ఉపకులపతి ఆచార్య మల్లేష్ శిక్షణలో 56 మంది విద్యార్థులు కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షల్లో ఉత్తీర్ణులు అయ్యారని ఆయన తెలిపారు. దేహ దారుఢ్య పరీక్షలకు అసరమైన వ్యాయామ ప్రక్రియలపై శిక్షణ ఇచ్చి విద్యార్థులు అర్హత సాధించేందుకు కారణమయ్యారని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులు ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకొని, లైబ్రరీ సదుపాయాలను ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించి శాతవాహన యూనివర్సిటిని ముందు వరుసలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో హస్టల్ వార్డెన్ డాక్టర్ యశ్వంతరావు, వ్యాయామాధికారి విజయ్‌కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.



వీరాంజనేయ హమాలీ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక లక్ష్మీనగర్ రీగల్ షూమార్ట్ వద్ద శనివారం హమాలీ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం హమాలీ కార్మికులకు, సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు క్యాలెండర్లను పంపిణీ చేశారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఈ క్యాలెండర్‌ను రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్ము కుమారస్వామి, బడిపల్లి మహేందర్, పున్నం కిషన్, తన్నూరు శ్రీనివాస్, మల్లెత్తుల లక్ష్మణ్ తదితరులున్నారు.

## ముత్యంపేటలో స్మారక క్రికెట్ టోర్నమెంట్

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని ముత్యంపేట గ్రామంలో గల్లీబాయ్స్ ఆధ్వర్యంలో మర్రిపెల్లి రేవంత్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి గౌరు నాగేష్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చింతల రమేష్, బొల్లం రఘు, నాగరాజు, తేలు సాయి, ప్రతాప్, తెడ్డు రంజిత్, ప్రతాప్, శివ, సుధీర్‌లు పాల్గొన్నారు.

# ప్రపంచం గుర్తించిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## ఎమ్మెల్యే గాదరి కిషోర్

*నాగారం, జనవరి 07, ప్రభాతవార్త:*

యావత్ ప్రపంచమే గుర్తించిన మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం నాగారం మండల పరిధిలోని వర్దమానుకోట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామంటే దానికి కారణం భారత రాజ్యాంగంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3 కారణమని అన్నారు. దళిత బహుజన సమాజానికి విద్యవైద్యం ఆవాసం అందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించిన మహానీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆలోచనలకు అనుగుణంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్యా వైద్యం సొంత ఇంటి కల నెరవేర్చి ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. అనంతరం ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ మాట్లాడుతూ అంబ్కేదర్ ఆలోచనలకు అనుకూలంగా రాష్ట్రాన్ని పాలిస్తున్న మహానాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సారథ్యంలో తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందంజలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యారాల రాంరెడ్డి, ఎంపీపీ కూరం మణి వెంకన్న, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్ల పల్లి ఉప్పలయ్య, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, తిరుమలగిరి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రఘునందన్‌రెడి, గుండగాని అంబయ్య, రమేష్, బీఆర్ఎస్‌పీ మండల అద్యక్షులు ఈదుల కిరణ్, సర్పంచ్ భోభలింగమల్లు, ఎంపీటీసీ విగ్రహ దాడ వడ్డె పరుశరాములు, ఎంపీటీసీ స్వప్న అంజి, గ్రామశాఖ అధ్యక్షులు ఈదుల అరుణ్ వార్డ్ మెంబర్ ఈదుల జయమ్మ పరుశరాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

*కోదాడ రూరల్, జనవరి 07 ప్రభాతవార్త*

మహిళా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో అనేక పథకాలు అమలు చేస్తుందని ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం పాత మండల పరిషత్ కార్యాలయంలో కోదాడ పురపాలక సంఘం మెపా ్మలో పనిచేస్తున్న ఆర్‌పిలు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలకు రూ. 10 లక్షళు వడ్డీ లేని రుణం ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేననా ్నరు. పట్టణంలో మహిళలు అందరినీ ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత ్వం వడ్డీ లేని రుణాలతో పాటు స్త్రీ నిధి ఏర్పాటు చేసి అవసరమైన వారికి రుణాలు అందిస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తుందన్నారు. పట్టణంలో మహిళా సంఘాల సంక్షేమానికి విశేష సేవలు అందిస్తున్న ఆర్‌పిలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆర్‌పిలు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను ఎమ్మెల్యేకు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి, నాయకులు వెంపటి మధుసూదన్, కల్లూరి పద్మజ, కోట మధు, కందుల చంద్రశేఖర్, కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్‌యాదవ్, ఖదీర్‌పాషా, ఖాజా మొహినుద్దీన్, గుండెల సూర్యనారాయణ, బెజవాడ శిరీష శ్రావణ్, మైసా రమేష్, మేదర లలిత, షేక్ మదార్, మామిడి రామారావు, కమదన చందర్‌రావు, ఆర్‌పిలు పాల్గొన్నారు.



# దామరచర్ల- జాన్‌పహాడ్ రహదారి మరమ్మతులు చేపట్టాలంటూ వినతి

*దామరచర్ల జనవరి 7 ప్రభాతవార్త*

శిథిలావస్థలో ఉన్న దామరచర్ల- జాన్‌పహాడ్ రహదారిని మరమ్మతులు చేపట్టాలంటూ సిపిఎం నాయకులు శనివారం ఆర్‌అండ్‌బి అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఎం.వినోద్‌నాయక్ మాట్లాడుతూ రెండు జిల్లాలను అనుసంధానం చేస్తూ పవిత్రమైన దర్గా వెలిసి ఉన్న దామరచర్ల- జాన్‌పహాడ్ రహదారి మరమ్మతులు లేక గుంతలుపడి ప్రయాణీలకు ఇబ్బందికరంగా తయారైందన్నారు. మూసీనదిపై ఉన్న బ్రిడ్జి సైతం ఇనుప చువ్వలు తేలి శిథిలావస్థకు చేరుకుందన్నారు. సిమెంట్ ఫా ్యక్టరీలు అధికంగా ఉండటంతో నిత్యంవందల సంఖ్యలో భారీ వాహనాలు తిరుగుతుండటంతో రోడ్డు పూర్తిగా దెబ ్బతిందనా ్నరు. ఇప్పటికే అనేక ప్రమాదాలు చోటు చేసుకొని ప్రాణనష్టం జరిగిన సంఘటనలు ఉనా ్నయన్నారు. ముఖ ్యంగా రాత్రివేళలలో ఉద్యోగస్థులు నరక యాతన పడాల్సి న దుస్తితి నెలకొందన్నారు. ఈనెల 26, 27 తేదీలలో జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్స వాలునిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవ్వగా ఈ ఉత్స వాలకు రెండు తెలుగు రాష్ట్రాలనుండి వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని, అయినప్పటికీ రోడ్డు మరమ్మతులు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, భైరం దయానంద్, పాపానాయక్, ఎర్రానాయక్, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మళ్లీ అధికారంబిఆర్ఎస్‌దే



*శాలిగౌరారం, జనవరి 07 ప్రభాతవార్త*

రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీయేనని మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని రామగిరి, జాలోనిగూడెం గ్రామాల్లో రూ. 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి చేసి చూపిస్తుందన్నారు. దేశాభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ అవసరమనే భావనతో పలు రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో పార్టీలో చేరుతున్నారన్నారు. అనంతరం మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు బిఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంటా లక్ష్మమ్మ రాములు, పిఏసిఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మామిడి తేజస్వి, మార్కెట్ వైస్ చైర ్మన్ శేఖర్‌బాబు, వైస్ ఎంపిపి కందుల అనిత, సర్పంచ్‌లు బండారి శంకర్, కాశింభీ, మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, కట్ట వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొనా ్నరు.

# ఫ్లోరోసిస్ విముక్తి పోరాట యోధురాలికి ఆర్థిక సహాయం అందించిన కెటిఆర్



*మర్రిగూడ, జనవరి 07 ప్రభాతవార్త*

జిల్లాలో గత ఆరేడు దశాబ్దాల నుండి పట్టి పీడిస్తున్న ఫ్లోరోసిస్ సమస్యపై పోరాటం చేస్తున్న ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర నాయకురాలు పానుగంటి తిరుపతమ్మకు శుక్రవారం నియోజకవర్గంలో మంత్రి కెటిఆర్ పర్యటన సందర్భంగా రూ. 5,04,000 చెక్కును అందజేశారు. ఫ్లోరోసిస్ విముక్తి కోసం ఆమె అనేక పోరాటాలు చేస్తున్న విషయాన్ని ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్ ద్వారా తెలుసుకున్న కెటిఆర్ మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఆమెను ప్రత్యక్షంగా కలిసి అభినందించాలనుకున్నప్పటికీ ఎన్నికల కోడ్ నిబంధన కారణంగా సాధ్యం కాలేదు. తల్లిదండ్రులను కోల్పోయి సరైన నివాసం కూడా లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మంత్రి కెటిఆర్ చండూరు పర్యటన సందర్భంగా ఆమెను చండూరుకు పిలిపించుకుని ఆమెతో మాట్లాడి ఆమెకు ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఉన్నారు